News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :323 | ఖమ్మం | సోమవారం జనవరి 6, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

అయ్యప్పసొసైటీలో ఐదంస్తుల

## భవనం కూల్చివేత..



- గతేడాదే యజమానికి నోటీసులు జారీచేసిన జీహెచ్ఎంసీ
- ప్రధాన రహదారికి పక్కనే అక్రమంగా నిర్మించినట్లు తేల్చిన హైడ్రా
- ఆదివారం ఉదయం బుల్డోజర్లతో బిల్డింగ్ కూల్చివేత షురూ

వివరాలు 2లో..

తెలంగాణలో హైడ్రా అధికారుల దూకుడు ఆగటం లేదు.. హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతల పరంపరా కొనసాగుతోంది. ఆదివారం ( జనవరి 5, 2025 ) మాదాపూర్ లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మిస్తున్న ఐదంస్తుల బిల్డింగ్ కూల్చేశారు హైడ్రా అధికారులు. అయ్యప్ప సొసైటీ వద్దకు భారీగా పోలీసులు మోహరించారు. పోలీసుల భద్రత మధ్య హైడ్రా అయ్యప్ప సొసైటీలో అక్రమ కట్టడాలను కూల్చివేసింది, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా హైడ్రా అధికారులు ముందస్తు జాగ్రత్తలు



ఏడాదిలో

# 55,143 కొలువులు

## ఇది దేశంలోనే రికార్డు

- మార్చి 31లోగా గ్రూప్-1 నియామకాలు పూర్తి
- జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ
- కష్టంతో పాటు కమిట్మెంట్ ఉంటేనే విజయం వరిస్తుంది
- కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించేది యువత భవిష్యత్ కోసమే
- బీహార్ స్ఫూర్తిగా తెలంగాణ సివిల్స్ అభ్యర్థులకు ప్రోత్సాహకాలు
- రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

మార్చి 31 లోపల 563 నియామకాలు పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇది సాధ్యం కాలేదని, తమ ప్రభుత్వం నిబద్ధతతో అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నియామకాలు జరుపుతోందని అన్నారు. ప్రగతి భవన్ లో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం స్కీంను సీఎం ప్రారంభించారు. ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థికసాయం అందజేశారు.



## భాష ఆగిపోతే.. శ్వాస ఆగినట్టే

- తెలుగు పరిరక్షణకు పంచ సూత్రాలు పాటించాలి
- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- ప్రసంగిస్తున్న వెంకయ్యనాయుడు



భాష ఆగిపోతే శ్వాస ఆగినట్టేనని, బంధం తెగిపోయినట్టేనని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. విజ్ఞానం వికసించడానికి మాతృభాష ఎంతో కీలకమన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ-నోవాటెల్‌లో ఆదివారం ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలుగు భాష పరిరక్షణకు పంచ సూత్రాలు పాటించాలన్నారు. ప్రాథమిక విద్య, పరిపాలన వ్యవహారాలు, న్యాయస్థానాల కార్యకలాపాలు,

వివరాలు 2లో..

## తెలంగాణలో మరో కొత్త పథకం.. 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'.. ఏడాదికి రూ.12 వేలు..



'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పేరుతో భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12 వేలు ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. రైతు భరోసాపై కూడా మరోమారు కీలక ప్రకటన చేశారు. ప్రతి ఎకరాకు ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసాను ప్రభుత్వం ఇస్తుందని స్పష్టం చేశారు. జనవరి 26 నుంచి రైతు భరోసాను పంపిణీ చేస్తామని పునరుద్ఘాటించారు. ఎవరు అడ్డు పడినా.. ఎన్ని కుట్రలు చేసినా రైతు భరోసాను ఇచ్చి తీరుతామని నొక్కి వక్కాణించారు.

బీఆర్ఎస్ గత 10 ఏండ్లలో ప్రజలను మోసం చేసిందని, ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే లక్ష రూపాయల రుణమాఫీ కూడా చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ 7 లక్షల అప్పు చేసి కూడా రుణమాఫీ చెయ్యలేక చేతులు ఎత్తేసిందని, ఇచ్చిన హామీలను నిబద్ధతతో

వివరాలు 2లో..



## తెలంగాణ ప్రగతికి విజన్ 2050

- న్యూయార్క్, టోక్యోలకు దీటుగా 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ
- జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపలేకపోతున్న తెలుగువారు
- తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు ప్రపంచంతో పోటీపడాలి
- హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు, వైఎస్ కృషి
- ప్రపంచ తెలుగు సమాఖ్య సమావేశాల ముగింపు సభలో సీఎం రేవంత్‌రెడ్డి

'తెలంగాణ రైజింగ్' నినాదంతో రానున్న 25 ఏళ్ల అభివృద్ధి కోసం విజన్-2050 ప్రణాళిక రూపొందించామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. న్యూయార్క్, టోక్యో నగరాలతో పోటీపడేలా 30 వేల ఎకరాల్లో నాలుగో నగరాన్ని (ఫ్యూచర్ సిటీని) సాంకేతికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తెలుగు ప్రజలు విడివిడిగా పోటీపడటం కన్నా.. కలిసి అభివృద్ధి వైపు పయనిస్తే రెండు రాష్ట్రాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేశంలో హిందీ తర్వాత అత్యధిక ప్రజలు తెలుగు మాట్లాడుతున్నా... కోట్ల మంది వివిధ రాష్ట్రాలు, దేశాల్లో ఉన్నప్పటికీ జాతీయ రాజకీయాలపై ఆ స్థాయిలో ప్రభావం చూపలేకపోతున్నారని, దీనిపై కారణాలను విశ్లేషించుకోవాలని చెప్పారు. ఆదివారం హైదరాబాద్ లోని హెచ్ఐసీసీలో ప్రపంచ

వివరాలు 2లో..

## ఈ నెల 26 నుంచి రైతు భరోసా అందిస్తాం

- రైతు భరోసా ఎగ్గొట్టారంటూ విపక్షాల విమర్శలు
- స్పందించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం
- రైతు భరోసా మొత్తాన్ని కూడా రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామన్న పొన్నం
- కొత్త రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడి

వివరాలు 2లో..



పారిశ్రామికవేత్తలు ఏపీకి రావాలంటే..

## జగన్ మళ్లీ రారన్న గ్యారంటీ అడుగుతున్నారు

ఉద్యోగులకు జీతాలివ్వలేని దుస్థితి కల్పించారు

మంత్రి లోకేశ్ వ్యాఖ్యలు


మాట్లాడుతున్న మంత్రి లోకేశ్

వివరాలు 2లో..



ఇస్రో చరిత్రలో మరో మైలురాయి..


## స్పేస్ రోబోటిక్ ఆర్మ్ టెస్టింగ్ సక్సెస్



భారత అంతరిక్ష పరిశోధనలో మరో మైలురాయి. అంతరిక్షంలో సొంత స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు ప్రయత్నాలు చేస్తున్న ఇస్రో..ఆదిశగా సంచలన విజయం సాధించింది. అంతరిక్షంలో మొదటి రోబోటిక్ ఆర్మ్ ను విజయ వంతంగా పరీక్షించింది. రిలోకేటబుల్ రోబోటిక్ మ్యానిప్యులేటర్ టెక్నాలజీ

వివరాలు 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. నలుగురు మావోయిస్టులు మృతి



ఛత్తీస్ గఢ్ నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. మావోయిస్టులకు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు, జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) హెడ్ కానిస్టేబుల్ సన్ను కారం మృతిచెందారు. నారాయణపూర్, దంతేవాడ జిల్లా సరిహద్దు వెంబడి దక్షిణ అబుజ్ మాద్ లోని అటవీప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగిన ఎన్ కౌంటర్ లో భద్రతా సిబ్బంది, మావోయిస్టు ఏరివేత ఆపరేషన్ లో భాగంగా కూంబింగ్ నిర్వహిస్తుండగా ఎదురు కాల్పులు జరిగాయి. శనివారం అర్ధరాత్రి ఎదురు కాల్పులు ఆగిన తర్వాత ఘటనా స్థలంలో నలుగురు మావోయిస్టుల మృతదేహాలు, ఏకే 47 రైఫిల్, సెల్ఫ్ లోడింగ్

వివరాలు 2లో..

# తెలంగాణ ప్రగతికి విజన్ 2050

- మొదటి పేజీ తరువాయి

తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక సమావేశాల ముగింపు సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.

"మూడు దశాబ్దాల క్రితం ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలను ఎన్టీఆర్ ప్రారంభించారు. తెలుగు భాషను, తెలుగు ప్రజల ప్రాభవాన్ని ప్రపంచానికి చాటడంతో పాటు ప్రపంచం ముందు ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేశారు. మూడు, నాలుగు తరాలకు ముందు వివిధ దేశాలకు వలస వెళ్లినవారికి ఇక్కడివారితో బంధం, అనుబంధాలు సన్నగిల్లుతున్న సందర్భంలో అందర్నీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ మహాసభల్లాంటి కార్యక్రమాలు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగేందుకు ఉపయోగపడతాయి.

**దేశ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లుతోంది**

దేశానికి కంప్యూటర్‌ను రాజీవ్ గాంధీ పరిచయం చేస్తే.. ఐటీ రంగంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందేలా చంద్రబాబునాయుడు నిర్ణయాలు తీసుకున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి అవుటర్ రింగు రోడ్డు, ఎయిర్‌పోర్టులు నిర్మించడంతో పాటు ఐటీ, ఫార్మాల్లో పెట్టుబడులతో అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్లారు. ప్రస్తుతం తెలంగాణ ఆదాయంలో 65 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. కరోనా సమయంలో ప్రపంచానికి మనమే వ్యాక్సిన్ అందించడం గర్వకారణం. జాతీయ రాజకీయాల్లో నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ చూపించిన ప్రభావం, పోషించిన పాత్రను రెండో తరంలో వెంకటస్వామి, వెంకయ్యనాయుడు చూపించారు. మూడో తరంలో వైఎస్, బాబు చూపించారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్‌రెడ్డి ప్రభావశీలురుగా కొనసాగారు. ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లుతోంది. చట్టసభల్లో ఎవరైనా మాట్లాడతారా? అని ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**తెలుగులో ఉత్తర్వులు ఇచ్చేలా ప్రయత్నం**

తెలుగు భాష మనుగడకు ప్రమాదం ఏర్పడుతోందన్న ఆందోళన నెలకొన్న పరిస్థితుల్లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ తెలుగు సమాఖ్య సమావేశాలు మన బాధ్యతను గుర్తుచేశాయి. రాజకీయాలు, ఆర్థికం, సినిమా పరిశ్రమ... ఇలా ఏ రంగంలోనైనా రాణించేందుకు ఏదైనా నేర్చుకోండి. కానీ, మన భాషలోనే మాట్లాడుకుంటే భావ వ్యక్తీకరణలో లోపాలు తక్కువగా ఉంటాయని విశ్వసిస్తున్నా. రైతు రుణమాఫీ జీవోను తెలుగులోనే జారీ చేశాం. భవిష్యత్తులో మరిన్ని ఉత్తర్వులు తెలుగులో ఇచ్చేలా ప్రయత్నిస్తున్నాం. న్యాయస్థానాలు తెలుగులో తీర్పులు ఇచ్చే పరిస్థితులు వస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుంది. మహాసభల్లో వచ్చిన సూచనలపై విద్యాకమిషన్‌కు ఆదేశాలు జారీ చేసి.. ఆచరణయోగ్యమైన అంశాల అమలు అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది.

తెలంగాణలో పరిశ్రమలు పెట్టాలి..

హైదరాబాద్‌ను కులీకుతుబ్‌షా.. సికింద్రాబాద్‌ను నిజాం, బ్రిటిషర్లు... సైబరాబాద్‌ను చంద్రబాబునాయుడు, రాజశేఖరరెడ్డి నిర్మించారు. నాలుగో నగరం ఫ్యూచర్ సిటీని 30 వేల ఎకరాల్లో నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆధునిక సాంకేతికతతో ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. దేశంలోని మెట్రో నగరాలతోనే కాదు.. ప్రపంచ దేశాలతో పోటీపడుతాం. హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, ఐఐటీ, ట్రిపుల్‌ఐటీ, ఐఎస్‌బీ విద్యాసంస్థలతో పాటు ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఉన్నాయి. రాష్ట్రంలో మెరుగైన పారిశ్రామికీకరణ జరుగుతోంది. వీటిని ముందుకు తీసుకెళ్లే ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి. కృష్ణా, గోదావరి నుంచి హైదరాబాద్‌కు తాగునీరు సదుపాయం కల్పిస్తున్నాం. మెట్రో రైలు విస్తరణ చేపడుతున్నాం. వరంగల్, రామగుండం, ఆదిలాబాద్, భద్రాచలంలలో కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మిస్తున్నాం. బందర్ పోర్టు వరకు ప్రత్యేక జాతీయ రహదారితో పాటు తెలంగాణలో డ్రైపోర్టు నిర్మిస్తాం. అవుటర్ రింగు రోడ్డు స్ఫూర్తితో 369 కి.మీ. పొడవైన రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణలో 60 శాతం పట్టణీకరణ చేపడుతూ.. పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన ప్రయత్నాలు చేస్తున్నాం. తెలంగాణ అభివృద్ధి ప్రణాళికల్లో ఈ సదస్సుకు హాజరైన ప్రముఖులంతా భాగస్వాములు కావాలి. పరిశ్రమలు పెట్టేవారికి సింగిల్ విండోలో అనుమతులు జారీ చేస్తాం. ఏ దేశంలో చూసినా ఒక మలయాళీ ఉంటారని నానుడి. వారితో పోటీపడేలా ప్రపంచంలో ఏ దేశంలో చూసినా ఇప్పుడు మనవాళ్లు కనిపిస్తున్నారు. సీఎంగా అమెరికాను సందర్శించినప్పుడు అక్కడి సిలికాన్ వ్యాలీతో పాటు వివిధ ప్రాంతాల్లో తెలుగువారిని చూసినపుడు గర్వంగా అనిపించింది. వారంతా అక్కడ అద్భుతంగా రాణిస్తున్నారు. వివిధ రాష్ట్రాలు, దేశాల్లో ఉంటూ రాణిస్తున్న తెలుగు పారిశ్రామికవేత్తలు తెలంగాణకు రావాలని ఆహ్వానిస్తున్నా.

తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యలను చర్చలతో పరిష్కరించుకుందాం..

తెలంగాణ, ఏపీల మధ్య పోటీ గురించి చాలామంది మాట్లాడుతుంటారు. కానీ, రెండు రాష్ట్రాలు కలిసి ప్రపంచ దేశాలతో పోటీపడేలా అభివృద్ధి చెందాలి. అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఒకరితో మరొకరు పోటీపడే కన్నా కలిసి అభివృద్ధి పథం వైపు నడిస్తే కచ్చితంగా ప్రపంచానికి రెండు రాష్ట్రాలు ఆదర్శంగా నిలుస్తాయి. ఇరు రాష్ట్రాల మధ్య ఏమైనా సమస్యలుంటే కూర్చుని మాట్లాడి పరిష్కరించుకుందాం. దేశాల మధ్య యుద్ధాలు చర్చలతో పరిష్కారం అవుతున్నప్పుడు రాష్ట్రాల మధ్య సమస్యలు ఎందుకు కావు? ఈ దిశగా ఆలోచనలు చేయాల్సిన అవసరముంది" అని రేవంత్ పేర్కొన్నారు.

# మార్చి 31 లోపు గ్రూప్ 1.. ఒక్క ఏడాదిలో 55 వేల 143 ఉద్యోగాలు: సీఎం రేవంత్ రెడ్డి

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నియామకాల సమస్యపైన నడిచిందని, అలాంటి తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఏడాదిలో విజయవంతంగా 55 వేల 143 ఉద్యోగాలు నియమించడం జరిగిందని అన్నారు. మొదటి సంవత్సరంలో ఇన్ని ఉద్యోగాలు నియమించడం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే మొదటి సారి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి సివిల్స్ లో ఎక్కువ మంది ఎంపిక కావాలనేది తమ లక్ష్యమని, అందుకోసం అభ్యర్థులను అన్ని విధాల ప్రోత్సహిస్తామని అన్నారు.వెనుక బడిన బీహార్ రాష్ట్రం నుంచి సివిల్స్ ఉద్యోగులు అధికంగా ఉన్నపుడు.. తెలంగాణ నుంచి ఎందుకు ఉండకూడదని సీఎం రేవంత్ అన్నారు. అక్కడ ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లనే సాధ్యమయిందని అన్నారు. తమ ప్రభుత్వం కూడా సివిల్స్ లాంటి ఉద్యోగాలలో తెలంగాణ నుంచి ఎక్కువ మందిని ఎంపిక అయ్యే విధంగా కృషి చేస్తుందని అన్నారు. అందుకే అభ్యర్థులను ప్రోత్సహించేందుకు నగదు సహాయం చేస్తున్నట్లు తెలిపారు.

అందులో భాగంగా ఎంపికైన అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని సింగరేణి తరఫున ఇద్దామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్గ ముందుకు వచ్చారని గుర్తు చేశారు. ఇది ఆర్థిక సహాయం అనేకంటే.. అభ్యర్థుల విజయాలకు ప్రోత్సాహకంగా భావించాలని కోరారు.అభ్యర్థులు సివిల్స్ కు సెలెక్ట్ అయ్యి తెలంగాణ రాష్ట్రానికి సేవలు చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రిపేర్ అవుతున్న, ఎంపికైన అభ్యర్థులు అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని.. అందరినీ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో సివిల్స్ కు సెలెక్టు అయ్యే అభ్యర్థులు ఎక్కువ ఎక్కడ అంటే అది తెలంగాణలోనే అని చెప్పుకునేలా తయారు కావాలని ఆకాంక్షించారు.

**త్వరలో గ్రూప్ 1 నియామకాలు:**

ఉమ్మడి రాష్ట్రంలో2011లో గ్రూప్ 1 నియామకాల కోసం నోటిఫికేషన్ వస్తే 14 ఏండ్లైనా పూర్తి కాలేదని.. దీని వలన అభ్యర్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యిందని అన్నారు. ఇలాంటి పరిస్తితులలో 563 గ్రూప్ 1 పోస్టుల ఖాళీలలను రాబోయే రెండు నెలల్లో నియామకాలు చేపట్టబోతున్నామని తెలిపారు. మార్చి 31 లోపల 563 నియామకాలు చేపట్టబోతున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇది సాధ్యం కాలేదని, తమ ప్రభుత్వం నిబద్ధతతో అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నియామకాలు జరుపుతోందని అన్నారు. ఈ నియామకాలను అడ్డుకోవాలని చూస్తున్నారని.. అన్ని చిక్కుముడులను విప్పుకొని ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. తమ ప్రభుత్వం యువత కోసం ముందుకెళ్తోందని.. యువత సహకరించాలని కోరారు. క్యాలండర్ ఇయర్ ప్రకారం నియామకాలు జరుపుతామని ఈ సందర్భంగా తెలిపారు.

# పారిశ్రామికవేత్తలు ఏపీకి రావాలంటే.. జగన్ మళ్లీ రారన్న గ్యారంటీ అడుగుతున్నారు

'వైకాపా ఐదేళ్ల పాలన అనేక విధ్వంసాలతో సాగింది. పెట్టుబడుల కోసం పారిశ్రామికవేత్తలను కలిస్తే 'జగన్ మళ్లీ సీఎం కాలేరు' అని హామీ ఇవ్వాలని అడుగుతున్నారు. ఆ మేరకు బాండ్ పేపర్‌పై సంతకం కూడా చేయాలంటున్నార'ని మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. 'జగన్ గతంలో పలు కంపెనీలను ఇబ్బంది పెట్టారు. లులును తరిమేశారు. కియాను అవస్థల పాల్జేశారు. వైకాపా మళ్లీ అధికారం లోకి రాదని చెబితేనే పెట్టుబడులకు ముందుకొస్తామ'ని పారిశ్రామికవేత్తలు అంటున్నారని, దీన్నిబట్టి నాటి పాలకులు వారిని ఎంత భయాందోళనకు గురిచేశారో అర్థమవుతోందని పేర్కొన్నారు. ఈ నెల 8న ప్రధాని నరేంద్ర మోదీ విశాఖలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్ల పరిశీలనకు వచ్చిన మంత్రి లోకేశ్.. అనంతరం విలేకరులతో మాట్లాడారు. 'జగన్ తప్పిదాల వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా రూ.4 వేల కోట్ల అప్పుతో నడుస్తోంది. ఉద్యోగులకు జీతాలివ్వడానికీ ఇబ్బంది పడుతున్నాం. కేవలం కేంద్ర ప్రభుత్వ సహకారంతో నెట్టుకొస్తున్నాం. గత ఐదేళ్లలో ఉత్తరాంధ్రకు వైకాపా చేసిందేమీ లేదు. మేం ఎంతో ఒప్పించి రాష్ట్రానికి టీసీఎస్ వచ్చేలా చేశాం. దీంతో రెండు నెలల్లో 2 వేల మందికి ఉపాధి లభిస్తుంది. త్వరలోనే ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు, రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేస్తున్నామ'ని గుర్తుచేశారు.

**ప్రజల సందర్శనకు రుషికొండ..**

రూ.వందల కోట్ల ప్రజాధనాన్ని ఒక వ్యక్తి కోసం ఎలా ఖర్చు చేశారో ప్రజలకు సులభంగా తెలియాలంటే వైకాపా హయాంలో రుషికొండపై నిర్మించిన భవనాలను చూపిస్తే చాలని లోకేశ్ వ్యాఖ్యానించారు. వీటిని సందర్శకులకు చూపించే ఆలోచన ప్రభుత్వానికి ఉందని చెప్పారు. 'రుషికొండపైనున్న భవనాలను ఏం చేయాలో ప్రస్తుతానికి అర్థం కావడం లేదు. విచిత్రమేంటంటే అక్కడ ఒక వ్యక్తి కోసం మూడు బంగ్లాలు నిర్మించారు. మళ్లీ అతని భార్యకు ఒక క్యాంపు ఆఫీసు. ఇలాంటివి గతంలో ఎప్పుడూ వినలేదు. దేశంలో ఎక్కడా లేదు. సీఎం కార్యాలయానికి ఒక ప్యాలెస్, సెక్యూరిటీ కోసం మరో భవనం నిర్మించారు. ప్రతినెలా వాటి నిర్వహణకు రూ.కోటి ఖర్చవుతోంది' అని మంత్రి వివరించారు. తాడేపల్లిలో జగన్ ఇంటి వద్ద ఐదేళ్ల పాటు 144 సెక్షన్ అమలు చేశారని, వేల మంది పోలీసులను కాపలా పెట్టించారని విమర్శించారు. దేశంలో అత్యంత భద్రత అవసరమైన ముఖ్యమంత్రుల్లో ఒకరైన చంద్రబాబు మాత్రం తన కాన్వాయ్‌లో పోలీసుల సంఖ్యను తగ్గించమన్నారని గుర్తుచేశారు. మంత్రులంతా కలిసికట్టుగా పని చేస్తున్నామని, లోపాలేమైనా ఉంటే బహిరంగంగానే మాట్లాడుకుంటున్నామని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## మాదాపూర్.. అయ్యప్పసొసైటీలో ఐదంస్థుల భవనం కూల్చివేత..

- మొదటి పేజీ తరువాయి

తీసుకున్నారు. కూల్చివేస్తున్న భవనం రోడ్డు పక్కనే ఉండటంతో పవర్ సప్లై ఆపేశారు. భవనాన్ని కూలుస్తున్న సమయంలో ట్రాఫిక్ ను పూర్తిగా నిలిపి వేశారు. దీంతో వాహనదారులు చాలా ఇబ్బంది పడ్డారు.

రూల్స్ పట్టించుకోకుండా ఉన్న ఏ నిర్మాణాన్నైనా కూల్చేస్తామని హైడ్రా అధికారులు ముందు నుంచీ చెబుతూనే ఉన్నారు. అయినా కూడా కొంతమంది వాటిని పెడ చెవిన పెడుతున్నారు. ఇప్పుడు అయ్యప్ప సొసైటీలో నిర్మించిన భవం కూడా రూల్స్‌ను అతిక్రమించి కట్టినదే. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్, గ్రౌండ్ తో పాటూ 5 అంతస్తు భవనాన్ని నిర్మిస్తున్నారని అక్కడ స్థానికులు హైడ్రాకు కంప్లైంట్ చేశారు. ఫిర్యాదుల మేరకు బిల్డింగ్‌ను పరిశీలించిన అధికారులు దాన్ని కూలగొట్టారు.

## ఈ నెల 26 నుంచి రైతు భరోసా అందిస్తాం

రైతు భరోసా పథకానికి మంగళం పాడారంటూ విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్న వేళ, మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 26 నుంచి రాష్ట్రంలో రైతు భరోసా అందిస్తున్నామని ప్రకటించారు. అంతేకాకుండా, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామని వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులున్నా రైతు భరోసా నగదును పెంచామని పొన్నం వివరించారు.

ఇక, గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ జరగలేదని, జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా జరుగుతోందని, ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని మంత్రి పొన్నం చెప్పారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. నలుగురు మావోయిస్టులు మృతి

- మొదటి పేజీ తరువాయి

రైఫిల్ (SLR) సహా ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.గతేడాది కేంద్ర హోంమంత్రి అమిత్ షా మావోయిస్టులు లేకుండా చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.మార్చి 2026 నాటికి మావోయిస్టులేకుండా చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించిన తర్వాత మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. అందులో భాగంగా ఛత్తీస్ గఢ్ అడవుల్లో ఆపరేషన్ కొనసాగుతోంది. 2024లో ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు నిర్వహించిన ఆపరేషన్ లో 200 మంది మావోయిస్టులు హతమయ్యారు.

## తెలంగాణలో మరో కొత్త పథకం.. 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'.. ఏడాదికి రూ.12 వేలు..

- మొదటి పేజీ తరువాయి

కచ్చితంగా అమలు చేస్తామని డిప్యూటీ సీఎం చెప్పారు. 2లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ కాకపోతే తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు.హరీష్ రావు, కేటీఆర్ కాంగ్రెస్‌పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారని భట్టి మండిపడ్డారు. కేటీఆర్, హరీష్ రావుల మాటలు చూస్తుంటే కడుపు తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 56 వేల మందికి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగాలు ఇచ్చామని, రైతులకు బోనస్ ఇచ్చి కాంగ్రెస్ ప్రోత్సాహిస్తుందని భట్టి గుర్తుచేశారు.సోషల్ మీడియాలో, వాళ్ళ పత్రికలో %దీ=ా% విషప్రచారం చేస్తుందని, ప్రతి ఎకరాకు ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా ఇస్తుందని డిప్యూటీ సీఎం భట్టి మరోమారు స్పష్టం చేశారు. రైతుల పక్షానే కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడుతుందని, ఇచ్చిన మాటలను నిలబెడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు తలెత్తుకునేలా ప్రభుత్వం చేసిందని, కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకెళ్ళాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

## భాష ఆగిపోతే.. శ్వాస ఆగినట్టే

- మొదటి పేజీ తరువాయి

తీర్పులు మాతృభాషలోనే జరగాలని, క్రమంగా సాంకేతిక విద్యలోనూ వినియోగం పెరగాలని, ప్రతిఒక్కరూ తమ ఇళ్లలో అమ్మ భాషలోనే మాట్లాడాలని సూచించారు.

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రభుత్వ ఉత్తర్వులన్నింటినీ తెలుగులోనే వెలువరించాలన్నారు. దేశంలో తెలుగు మాట్లాడే వారి సంఖ్య 4వ స్థానంలో ఉంటే, ప్రపంచంలో 15వ స్థానంలో ఉందని, అమెరికాలో భారతీయ భాషలు మాట్లాడేవారిలో తెలుగువారే ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. ఈ గుర్తింపును కాపాడుకోవాలంటే భాషను పరిరక్షించుకోవాలని, మరింత విస్తృతం చేసుకోవాలని చెప్పారు. అంతకుముందు గౌరవ నృత్యం, చెక్క భజనలను కళాకారులు ప్రదర్శించారు. సంక్రాంతి వేడుకలపై సంగీత-నృత్యరూపక ప్రదర్శన ఆకట్టుకుంది. కళాకారులను వెంకయ్యనాయుడు అభినందించారు. కార్యక్రమంలో ప్రపంచ తెలుగు సమాఖ్య ఉపాధ్యక్షురాలు కవితాదత్, ఉపాధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రతినిధి హరీశ్, సమాఖ్య హైదరాబాద్ విభాగం ఛైర్‌పర్సన్ నార్నె విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి వెంకట్, సాంస్కృతిక సంఘం ఛైర్మన్ పీవీ సాయి, విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఇస్రో చరిత్రలో మరో మైలురాయి..

## స్పేస్ రోబోటిక్ ఆర్మ్ టెస్టింగ్ సక్సెస్

- మొదటి పేజీ తరువాయి

డిమాన్ స్ట్రేటర్(RRM-TD) అని పిలువబడే ఈ రోబో టెస్టింగ్ ద్వారా అంతరిక్ష కేపబిలిటీలో ఇస్రో మరో ముం దుడుగు వేసింది. ఈ టెక్నాలజీని ఇస్రో ఇంటీరియల్ సిస్టమ్స్ యూనిట్ (IISU) తిరువనంతపురం లో అభివృద్ధి చేశారు. నుంచి ఎక్కువ మందిని ఎంపిక అయ్యే విధంగా కృషి చేస్తుందని అన్నారు. అందుకే అభ్యర్థులను ప్రోత్సహించేందుకు నగదు సహాయం చేస్తున్నట్లు తెలిపారు.

అందులో భాగంగా ఎంపికైన అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని సింగరేణి తరఫున ఇద్దామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్గ ముందుకు వచ్చారని గుర్తు చేశారు. ఇది ఆర్థిక సహాయం అనేకంటే.. అభ్యర్థుల విజయాలకు ప్రోత్సాహకంగా భావించాలని కోరారు.అభ్యర్థులు సివిల్స్ కు సెలెక్ట్ అయ్యి తెలంగాణ రాష్ట్రానికి సేవలు చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రిపేర్ అవుతున్న, ఎంపికైన అభ్యర్థులు అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని.. అందరినీ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో సివిల్స్ కు సెలెక్టు అయ్యే అభ్యర్థులు ఎక్కువ ఎక్కడ అంటే అది తెలంగాణలోనే అని చెప్పుకునేలా తయారు కావాలని ఆకాంక్షించారు.

**త్వరలో గ్రూప్ 1 నియామకాలు:**


ఉమ్మడి రాష్ట్రంలో2011లో గ్రూప్ 1 నియామకాల కోసం నోటిఫికేషన్ వస్తే 14 ఏండ్లైనా పూర్తి కాలేదని.. దీని వలన అభ్యర్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యిందని అన్నారు. ఇలాంటి పరిస్తితులలో 563 గ్రూప్ 1 పోస్టుల ఖాళీలలను రాబోయే రెండు నెలల్లో నియామకాలు చేపట్టబోతున్నామని తెలిపారు. మార్చి 31 లోపల 563 నియామకాలు చేపట్టబోతున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇది సాధ్యం కాలేదని, తమ ప్రభుత్వం నిబద్ధతతో అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నియామకాలు జరుపుతోందని అన్నారు. ఈ నియామకాలను అడ్డుకోవాలని చూస్తున్నారని.. అన్ని చిక్కుముడులను విప్పుకొని ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. తమ ప్రభుత్వం యువత కోసం ముందుకెళ్తోందని.. యువత సహకరించాలని కోరారు. క్యాలండర్ ఇయర్ ప్రకారం నియామకాలు జరుపుతామని ఈ సందర్భంగా తెలిపారు.

## వెయ్యి గొంతులు -లక్ష డప్పుల హన్మకొండ జిల్లా రథయాత్రను విజయవంతం చేయండి.



**సీకే న్యూస్ జనవరి 5 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ సమీపంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం సోంపేల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో మండల సమావేశం జరిగినది.
ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ ,
గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎం ఎస్ పి అధికార ప్రతినిధి పాల్గొని మాట్లాడుతూ..
ఫిబ్రవరి 7 న వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన ప్రపంచం చూడబోతుందని సుప్రీంకోర్టు తీర్పును అనుసరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7 న ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేని విధంగా వెయ్యి గొంతులు లక్ష డబ్బులతో మాదిగ మాదిగ ఉపకులాల మహా ప్రదర్శన జరుగుతుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం న్యాయమైన ఉద్యమం అని మొదటి నుంచి అన్ని వర్గాల సంఘాలు,రాజకీయ పార్టీల మద్దతు కలిగిన ఏకైక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం
ఈ మహా ప్రదర్శనకు అన్ని వర్గాల కవులు ,కళాకారులు, మాదిగ కళాకారులు, డప్పు కళాకారులు తరలివస్తున్నారని ప్రతి మాదిగ ఉద్యమ మద్దతుదారులందరూ ప్రతి ఒక్కరు డప్పు కొనాలి ప్రతి ఇంట్లో డప్పు ఉండాలి అని పిలుపునిచ్చారు . వెయ్యి గొంతులు లక్ష డప్పుల రథయాత్రను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ ఎమ్మార్పీఎస్ వేలేరు మండల అధ్యక్షులు హనుమకొండ మనోజ్ మాదిగ ఎం ఎస్ పి ధర్మసాగర్ మండల అధ్యక్షుడు ఎం,డి శంశోదీన్ విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి నాయకులు పుట్ట నరేష్ మాదిగ నక్క సంజయ్ మాదిగ కె చరణ్ తేజ్ మాదిగ , ఎం అనుచరన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ నందు ఐటిఐ విద్యార్థులకు అప్రెంటిస్ కౌన్సిలింగ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 05,** కొత్తగూడెం ఏరియాలోని మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (ఎం.వి.టి.సి) ఐటిఐ విద్య నందు ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు సింగరేణి నందు అప్రెంటిస్ కొరకు దరఖాస్తులను చేసుకున్నారు వారికి ఎం.వి. టి.సి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి పాల్గొని ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటిఐ ఉత్తీర్ణత పొంది సింగరేణి సంస్థ లో అప్రెంటిస్ కొరకు దరఖాస్తులను చేసుకున్న విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారికి ఒక సంవత్సరకాలం పాటు ఈ అప్రెంటిషిప్ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరచుకోవాల ని అన్నారు అలాగే ఈ అప్రెంటిషిప్ వారి యొక్క భవిష్యత్తు లో ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే విద్యార్థులు అందరూ శ్రద్ధగా, క్రమశిక్షణ, సమయ పాలన, ఆసక్తితో హాజరై వారికి కేటాయించిన పనులను నిర్వహించాలని మరి ముఖ్యంగా రక్షణతో పనులను నిర్వహించాలని అన్నారు.
ఈ కార్యక్రమము లో కొత్తగూడెం ఏరియా ఎస్.ఓ.టు జిఎంతో పాటు కౌన్సెలింగ్ కమిటీ సభ్యులు డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాను, ఎంవిటిసి మేనేజర్ జి లక్ష్మణ్, హెచ్.ఆర్.డి డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు రామ్ మోహన్ డి(ఈ, ఎం), శంకర్ రెడ్డి ఎస్ఈ (ఐఈడి), కృష్ణ, డివైపిఎం (ఐ.ఆర్, పి.ఎం), జి.కిరణ్ మై, ఎం.వి.టి.సి అధికారులు కలవాల చంద్రశేఖర్, ఎం.అశోక్ కుమార్, బి.రవీందర్, దుర్గాప్రసాద్, అశోక్ కుమార్, ఎ. సాహితీ మరియు కౌన్సిలింగ్ కొరకు హాజరైన విద్యార్థులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## దినకార్యం ఖర్చులకు వాసుపల్లి రూ.5 వేలు సాయం

- బాలకృష్ణ వీరాభిమాని రమణ మృతి తీరని లోటు
- ప్రజలే దేవుళ్ళుగా నిరంతర ప్రజాసేవలో వాసుపల్లి



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 05 :** అధికారం లేకున్నా.. ప్రజలే దేవుళ్ళుగా భావించి వారికి నిరంతరం తన సొంత నిధులతో సహాయమందిస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ మరోసారి తన దక్షిణ నియోజకవర్గానికి బాంధవుడిగా చాటుకున్నారు. 27వ వార్డు జగదాంబ వెలమతోటకు చెందిన బాలకృష్ణ వీరాభిమాని వల్లి రమణ స్ట్రోక్ తో చనిపోవడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయింది. విషయం తెలుసుకుని మృతుడి కుమారుడు శ్యాముకు తన సొంత నిధులతో ఆదివారం 104 కార్యాలయంలో రూ. 5 వేలు నగదు నీ వాసుపల్లి గణేష్ కుమార్ అందజేసి భరోసా కల్పించారు. వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర సినీ హీరో నందమూరి బాలకృష్ణ వీరాభిమానిగా వల్లి రమణ ఎన్నో సేవలందించారన్నారు. అభిమానిగా ఉన్న సరే.. వ్యక్తిగతంగా తనని కూడా అంతగానే అభిమానించేవాడని వాసుపల్లి గుర్తు చేసుకున్నారు. ఆయన లేని లోటు కుటుంబానికి తీరనిదని, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఏ కష్టం వచ్చినా తను తోడుగా ఉంటానని కుమార్ శ్యాంకు ధైర్యం నింపారు.

# ట్రైబల్ మ్యూజియంను సర్వ సుందరంగా పర్యాటకులు ఆకట్టుకునేలా సిద్ధం చేయాలి.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 05,** ట్రైబల్ మ్యూజియం అభివృద్ధి కొరకు జరుగుతున్న పనులు ముగింపు దశకు వస్తున్నందున పర్యాటకులకు ఇబ్బందులు కలగకుండా పనికిరాని వస్తువులేవి ఉంచకుండా మ్యూజియంను సర్వ సుందరంగా పర్యాటకులు ఆకట్టుకునేలా సిద్ధం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.
ఆదివారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియంలో జరుగుతున్న పనులు మరియు వివిధ కళాఖండాలు సక్రమంగా అమర్చినవి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియం చుట్టూ ఉన్న వెదురుతో తయారుచేసిన దడిని మల్టీ కలర్ తో అందంగా తీర్చిదిద్దాలని, పర్యాటకులు గిరిజన మహిళలు మరియు పురుషులు సాంప్రదాయక దుస్తులు వేసుకొని ఫోటోలు దిగడానికి ప్రత్యేకంగా మనిషి రూపంలో ప్రతిమను మ్యూజియం లోపల అమర్చాలని, లోపల ఉన్న ఖాళీ ప్రదేశంలో పర్యాటకులు గిరిజన సంప్రదాయానికి సంబంధించిన పచ్చబొట్లు గోరింటాకులు మరియు సరదాగా ఫోటోలు దిగడానికి ఏర్పాట్లు చేయాలని, ఖాళీగా ఉన్న గోడల పైన పాతకాలపు గిరిజనులకు సంబంధించిన పెయింటింగ్ బొమ్మలు వేయించాలని అన్నారు. మ్యూజియంలో అమర్చిన గిరిజన కల్చర్ కు సంబంధించిన వస్తువుల అరలలో వాటికి సంబంధించిన పేర్లు మరియు చరిత్ర రాసి పర్యాటకులకు కనిపించే విధంగా డిజైన్ చేయాలని అన్నారు. మ్యూజియం ప్రారంభోత్సవ సమయం దగ్గర పడుతున్నందున మ్యూజియం పరిసరాలు మ్యూజియం లోపల పూర్తిగా శుభ్రం చేయించాలని అన్నారు. సెల్ఫీ పాయింట్లు పరిశీలించి పర్యాటకులు సెల్ఫీ తీసుకునేలా చుట్టూ విద్యుత్ దీపాలతో అలంకరించాలని, స్వాగత ద్వారం దగ్గర నుండి మ్యూజియం వరకు తాటి మట్టలు అందంగా తయారు చేసి విద్యుత్ దీపాలు అలంకరించాలని అన్నారు. పాతకాలపు నివాస గృహాలు పూర్తయి నందున అందమైన గిరిజనులకు సంబంధించిన కళాఖండాలు చిత్రీకరించాలని అన్నారు. ఈనెల 7వ తేదీ నుండి సన్నాహక రివర్స్ ఉత్సవాలకు సంబంధించి కల్చరల్ ప్రోగ్రామ్స్ నడుస్తున్నందున గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో ఉండే బాలబాలికల తో గిరిజనుల కల్చర్ కు సంబంధించిన ఆటపాటలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనుకున్న సమయం కంటే ముందుగానే మ్యూజియమును తయారు చేయడంలో శ్రద్ధ చూపినందుకు అధికారులను ఆయన అభినందించారు.
ఈ కార్యక్రమంలో ఏ సి ఎం ఓ రమణయ్య, డి ఈ హరీష్, ఏపీఓ పవర్ ఏఈ మునీర్ పాషా, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బెల్లం టీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కంచరకుంట్ల రాంరెడ్డి, పాక చిరంజీవి



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్ ( జనవరి 5:**చౌటుప్పల్ మున్సిపల్ స్థానిక భాస్కర్ థియేటర్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన బెల్లం టీ షాప్ ను మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కంచరకుంట్ల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాక చిరంజీవి ల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.అనంతరం బెల్లం టీ నిర్వాహకులు ఏడవేలి స్వామి వారికి శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ సందర్బంగా రాంరెడ్డి, చిరంజీవి లు మాట్లాడుతూ యువత ఉద్యోగాల మీదనే ఆధార పడకుండా స్వశక్తి తో వ్యాపారాలు ప్రారంభించి అభివృద్ధి చెందాలని సూచించారు. బెల్లం టీ షాప్ నిర్వాహకులు ఏడవెల్లి స్వామి మాట్లాడుతూ సాధారణంగా టీ అంటే చెక్కర తో తయారు చేస్తారు. కానీ బెల్లం టీ తాగితే ఆరోగ్యం చాలా బాగుటుందని. బెల్లం టీ మనుషులు ఆరోగ్యం గా ఉండడానికి దోహద పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏడవెల్లి హరీష్,పిల్ల మల్లేష్,బొమ్మిరెడ్డి సంజీవరెడ్డి,ఎర్ర సాని శేఖర్,శివ, శివకృష్ణ,శామల లింగస్వామి,చింతల శ్రీశాంత్, వాకుడోతూ శ్రీకాంత్ నాయక్,బోయ లింగస్వామి,షబ్బీర్,రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం జివిఎంసి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం





- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి
- జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 05 :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో అన్ని జోనల్ కార్యాలయాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవాన్స్ రెడ్రెస్సల్ సిస్టం -పి జి ఆర్ ఎస్ )కార్యక్రమం 2025 జనవరి 6 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.
కావున,నగరంలో పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు జనవరి 6 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

## ఉద్యోగులు పదవి విరమణ అనంతరం ప్రజాసేవ చేయాలి.

- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 05,** ఉద్యోగులు తమ పదవి విరమణ అనంతరం ప్రజాసేవ చేయాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కేటిపిస్ (ఓ అండ్ ఎం) లో గత 28 సంవత్సరాలు గా వివిధ హోదాలలో పనిచేసి, మొదటి గ్రేడ్ ఫోర్ మన్ గా పదవి విరమణ చేస్తున్న గుర్రం వెంకటరత్నం రిటైర్మెంట్ సందర్భంగా అభినందన, సన్మాన సభ ఏర్పాటు చేశారు.
పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సన్మాన సభలో కొత్వాల మాట్లాడుతూ గుర్రం వెంకటరత్నం కేటిపిఎస్ లో అంచెలంచెలుగా ఎదిగి ఫోర్ మన్ గా, ఉత్తమ కార్మిక నేతగా గుర్తింప బడ్డారన్నారు. కార్మికుల సమస్యల పట్ల ఆయన చురుకుగా పాల్గొన్నారని కొత్వాల అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కందుకూరి రాము, కాపా శ్రీను, చిన్న పండు, పైడిపల్లి మనోహర్, కార్మిక నాయకులు చారుగుండ్ల రమేష్, తోట కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ టాలెంట్ టెస్ట్ లో జిల్లాలో మొదటి స్థానం సాధించిన విద్యార్థిని



**సీ.కే .న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ మండలం షౌకత్ అలి జనవరి 4:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ మండలంలోని సారపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని కింతాడ. వల్లి శ్రీ అలివేణి జిల్లా స్థాయిలో జరిగిన సోషల్ టాలెంట్ టెస్ట్ లోని అన్ని విభాగాలలో వందకు 83 మార్కులు సాధించి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచినది .జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని మరియు నగదు బహుమతిని విద్యార్థిని వల్లి శ్రీ అలివేణికు అందించడమైనది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే ప్రధమ స్థానం సాధించినందుకు గాను అది తమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివే విద్యార్థిని కావడం తమకు ఎంతో గర్వకారణమైనది ఈ విద్యార్థినికి ప్రోత్సాహకానీ అందించిన ప్రధానోపాధ్యాయురాలు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు శ్రీమతి విరిజా అన్నారు. స్కూల్ ఉపాధ్యాయులకు మరియు ప్రోత్సాహకానందించిన ఉపాధ్యాయురాలకు ప్రతి ఒక్కరికి విద్యార్థి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షునిఎన్నిక కోసం అభిప్రాయ సేకరణ



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు నూతన బూతు కమిటీలు వేయడం జరిగింది క్రియాశీల సభ్యుల అభిప్రాయం సేకరించడం జరిగింది మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలిఖులుగా దంతూరి సత్తయ్య గారూ బంద్రపు లింగస్వామి జిల్లా ఉపాధ్యక్షలు పనాల చెంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర నాయకులు తుమల మురళీధర్ రెడ్డి బొబ్బిలి ఇంద్ర రెడ్డి దయ్యాల కుమారస్వామి తడిసిన మల్లారెడ్డి అబోజ్ అంజి తవిటి రాము రెడ్డి బండారు సత్తనారాయణ బండ సోమ్య నాగం సతీరెడ్డి పరకాల రాబాబు ముపడి ప్రవీణ్ సాయి కే నర్సింహా కే వెంకటేష్ బూడిద నరసింహ ఆకుల సత్య గజేలి మధు మేడి సాగర్ భోజ పవన్ లోడి మాష్ సూరి గణేష్ రెడ్డి సుదగాని శ్రీహరి నరకట్పల్లి వాసుదేవు తదితరులు పాలుగోన్నారు

# ముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన కూనంనేని.







- హైద్రాబాద్లో వరుసభేటీల తో ఎమ్మెల్యే బిజీ బిజీ.
- కార్పొరేషన్, విమానాశ్రయం ఏర్పాటు నా చిరకాల వాంఛ : కూనంనేని.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 05, కొత్తగూడెం టౌన్, పాల్వంచ పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని కొన్నిగ్రామాలను కలిపి కార్పొరేషన్గా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడటంతో అందుకు కృషి చేసిన కొత్తగుడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. హుటాహుటిన హైద్రాబాద్ వెళ్లిన కూనంనేని మంత్రులతో వరుసబెట్టి అయ్యారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వ్రరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను కలుసుకొని పుష్ప గుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతం అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు వల్లే సాధ్యమని గుర్తించి ఏడాదికాలంగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఒప్పించి కార్పొరేషన్ సాధించడం జరిగిందని, ఇది కొత్తగూడెం నియోజకవర్గం మరింత అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గంలో త్వరలో విమానాశ్రయం.

గరీబీపేట కేంద్రంగా త్వరలో విమానాశ్రయం ఏర్పాటుకు జరగబోతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. విమానాశ్రయం స్థలం సర్వే చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ అథారిటీకి రూ.38 లక్షలు మంజూరు చేసిందని కూనంనేని తెలిపారు. ఎయిర్పోర్ట్ ఏర్పాటుపై ప్రేత్యక దృష్టి సారించి ఆనతికాలం ఎయిర్పోర్ట్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో వెనుకడుగువేసేది లేదన్నారు, అనునిత్యం శ్రమించి ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు.

## లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ కష్టించి పని చేయాలి.

ఏరియా జి యం కు కొత్త సంవత్సర శుభాకాంక్షలు అందించిన టి బి జి కె యస్ నాయకులు



సి కె న్యూస్ పినపాక నియోజకవర్గం జనవరి 5,గత ఏడాదిలో నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలు, కార్మిక సంక్షేమం,అభివృద్ధి మౌలిక వసతుల సాధనలో మణుగూరు ఏరియా జి యం దుర్గం రామ చందర్ చెరగని ముద్ర వేశారని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి తెలిపారు. నూతన ఆంగ్ల సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం నాడు స్థానిక జి యం కార్యాలయంలో జి యం దుర్గం రామ చందర్ కు టి బి జి కె యస్ సెంట్రల్, బ్రాంచి కమిటి సభ్యులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి మిఠాయి అందించారు. నిర్దిష్టమైన ప్రణాళికలను రచించిన జియం కార్మికులను,అధికారులందరిని సమన్వయ పరచి సమిష్టి కృషి ద్వారా గత ఏడాది గడువు కంటే ముందే ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలు సాధించి మణుగూరు ఏరియా చరిత్రలోనే మునుపెన్నడూ సాధించని లాభాలు 2315 కోట్లు ఆర్జించడం అభినందనీయమైన అంశం అని తెలిపారు.. ఈ ఆర్థిక సంవత్సర లక్ష్య సాధనలో నాలుగు దశాబ్దాల కాలంలో ఏ నాడు కురవని వర్షాలు మణుగూరు ఏరియా నందు కురవడం , డిశంబర్ చివరిలో కొండాపురం భూగర్భ గని నందు బుంగ ఎర్పడి ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధనకు అవరోధాలు ఏర్పడి అనేక అవరోధాలు, అడ్డంకులు,ఇబ్బందులు ఎదురైనా జి యం కు ఉన్న అపారమైన అనుభవం ద్వారా వాటినన్నిటిని అధికమించి నిర్దేశించిన లక్ష్యాల సాధన కోసం కార్మిక వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చి లక్ష్యాల సాధన వైపు అడుగులు వేపించడం అయన పనితీరుకు నిదర్శనం అని వారు కొనియాడారు. గతంకంటే గొప్పగా మణుగూరు సింగరేణి ఏరియా అన్ని రంగాల్లోమరింత అభివృద్ధి చెందాలని 2025 సంవత్సరం ప్రమాద రహిత సంవత్సరంగా కలసి రావాలని ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త కాంతులు వెదజల్లి పరిపూర్ణ ఆయురారోగ్యాలు సిద్ధించి అనుకున్న లక్ష్యాలు సాధించాలని వారంత ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇజ్రాయిల్, బంగారి పవన్ కుమార్,మస్తాన్, ముకేశ్,మురళీ కృష్ణ, ఇమ్రాన్, నరేష్, వినయ్ కుమార్, ఎల్.శంకరయ్య, రమేష్ బాబు, డి రమేష్, సుధాకర్ యాదవ్, వినోద్, వినయ్ కుమార్, శ్రీనివాస్, రేవన్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ స్వామి వివేకానంద జయంతోత్సవాల భాగంగా డ్రాయింగ్ పోటీలు



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 05 : శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారు, జయతోత్సవంలో భాగంగా డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ డ్రాయింగ్ పోటీలకు దూర ప్రాంతాల నుండి కూడా విద్యార్థులు పాల్గొన్నారు . ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా పూర్వం ఏ వి ఎన్ కాలేజీలో డ్రాయింగ్ మాస్టర్ గా పనిచేసిన సి హెచ్ . మోహన రావు, ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను మంచి కళాకారులుగా రూపొందించారు. మాస్టర్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను గెలుచుకున్నారు. ప్రస్తుతం మోహన్ రావు గోపాలపట్నం స్కూల్లో డ్రాయింగ్ మాస్టర్ గా పనిచేస్తున్నారు. వివేకానంద సంస్థ ద్వారా నిర్వహించిన డ్రాయింగ్ పోటీలకు మోహన రావు విచ్చేసి, ప్రథమ బహుమతి జె . లక్ష్మి, జిల్లా పరిషత్ స్కూల్, ద్వితీయ బహుమతి ఎస్ . మౌనిక, క్వీన్ మేరీ స్కూల్, తృతీయ బహుమతి%వా%. శైలేంద్ర, చిన్న గదిలి శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్ విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వివేకానంద సంస్థ సభ్యులు మోహన రావు ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన, మోహన్ రావు కి ప్రభుత్వం వారు ఉత్తమ ఉపాధ్యాయులుగా , పురస్కారాన్ని అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ సభ్యులు పి . నల్ల రాజు,వి . దానయ్య, మరియు మహిళా సభ్యులు ఉమాదేవి, కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

## కె హెచ్ ఆర్ ఫౌండేషన్ తరుపున మృతుడి కుంటుంబానికి ఆర్థిక సహాయం.



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :యాదాద్రి భువనగిరి:- జిల్లా ఆత్మకూరు (యం) మండలం పల్లెపహాడ్ గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చెన్నూరి నర్సయ్య గారి తల్లి చెన్నూరి యాదమ్మ అనారోగ్య కారణంగ మరణించడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీ కొప్పుల హరిదీప్ రెడ్డి గారి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5,000? రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ %d% గ్రామ శాఖ కాలే మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, మాజీ ఎంపీటీసీ సుంకరి పరుశరాములు,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి, లక్కర్సు సత్యనారాయణ,వార్డ్ మెంబర్స్ వడ్డెబోయిన సుధాకర్, గజ్జెల్లి పరుశురాములు, టిఆర్ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, యూత్ మాజీ అధ్యక్షులు అలంకట్టి సురేష్,ఆకుల వెంకయ్య, కొత్తపెల్లి యాదగిరి, గజ్జెల్లి యాదగిరి ,కొత్తపెల్లి లచ్చులు, కాలే సురేష్, ఆలంశెట్టి యాదగిరి, జట్టు నరసయ్య , తదితరులు పాల్గొన

## నక్సల్స్ కార్యకలాపాల పై సైనికులకు అవగాహన.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 05,ఇన్స్పెక్టర్ జనరల్ ఆపరేషనల్ రేంజ్ కొంటా సూరజ్ పాల్ఈ సందర్భంగా కిస్టారామ్ యాక్సిస్‌ను వర్మ సందర్శించారుఎఫ్ఓబి డబ్బమార్క 2023 లో నిర్మించబడింది,ఎఫ్ఓబి సలాటోంగ్ మరియు ఫీల్డ్ హాస్పిటల్ అలాగే కిస్టారామ్ ను సందర్శించి సైనికులతో కలిసి వెళ్లారు.కోర్టును నిర్వహించడం ద్వారా కమ్యూనికేట్ చేయబడింది మరియు ప్రస్తుతం కొనసాగు తోందినక్సల్స్ కార్యకలాపాలపై సైనికులకు అవగాహన కల్పించారు బలవంతం మరియు బలవంతం ద్వారా నిరంతర పౌర చర్య నిర్వహించబడుతున్న కార్యక్రమాల గురించి సమాచారాన్ని పొందండి మరియు అక్కడ ఉన్న గ్రామస్తుల తో సంభాషించారు మరియు

ఈ సందర్భంగా సమాచారం, సమస్యలను అడిగి తెలుసుకున్నారు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సర్ డబ్బమార్క మరియు సలాటోంగ్ మరియు గ్రామాలలో విద్యుత్ మరియు జియో టవర్ల సంస్థాపన గ్రామస్తులకు ఉచిత ఆరోగ్య సంబంధిత ఆరోగ్య సౌకర్యాలు విచారణకు సంబంధించి నిర్వహించిన వైద్య శిబిరానికి సంబంధించి శారీరక సమస్యలపై అవగాహన కల్పించి వారికి అవగాహన కల్పించారుదీన్ని అధిగమించేందు కు సీఆర్పీఎఫ్ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తోంది.సమీప భవిష్యత్తులో శిబిరం మరియు సివిక్ గురించి సమాచారాన్ని అందించారు యాక్షన్ ప్రోగ్రామ్ కింద, క్రీడలు, వైద్య పరీక్షలు, సైకిల్ పంపిణీ, దుస్తులు మరియు వృత్తి శిక్షణ వృత్తి శిక్షణ) వంటి కంప్యూటర్, సంగీతం సిఆర్పిఎఫ్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ గురించి అనేక కార్యక్రమాలు అమలు చేయబడుతుంది. అప్పుడు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్

నూతనంగా నిర్మించిన గ్రామం అమపెంట లో సూరజ్ పాల్ వర్మపాలచల్మ నుంచి రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో దీపక్కుమార్ శ్రీవాస్తవ కమాండెంట్ 212 బిఎన్, విజయ్ శంకర్కమాండెంట్ 217 బిఎన్ ఇతర అధికారులు మరియు సబార్డినేట్లు తదితరులు ఉన్నారు.

## ఆంధ్రజ్యోతి పత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీ చేతలకు బహుమతులు అందజేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





సి కే న్యూస్ షాద్ నగర్ :జనవరి 5:రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణము లోనీ బుగ్గారెడ్డి గార్డెన్ లో ఆంధ్రజ్యోతి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీ విజేతల బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న వారి ముగ్గులను మార్కెట్ కమిటీ ఛైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి,వైస్ ఛైర్మన్ బాబర్ ఖాన్,మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ రెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ విశ్వం, శతాబ్ది టౌన్ షిప్ అధినేత శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, తిరుపతి రెడ్డి,అగ్గనూర్ బస్వ%శీ%, బాలరాజు గౌడ్,తదితరులు లతో కలిసి ఎమ్మెల్యే ముగ్గులను పరిశీలించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ...ముగ్గుల పోటీలు నిర్వహించి పండుగల సంస్కృతిని కాపాడుకునేందుకు ఆంధ్రజ్యోతి యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయం అని తెలిపారు.తెలుగు వారి సంస్కృతి , పండుగలు కనుమరుగు అవుతున్న ఈ కాలంలో ఇలాంటి పోటీలు నిర్వహించడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి,బుగ్గరెడ్డి గార్డెన అధినేత మనోహర్ రెడ్డి,అనురాగ్ రెడ్డి,సీనియర్ పాత్రికేయుడు ఖాజా పాషా,యువ సత్తా లక్ష్మన్,గంగనేని సత్తయ్య, మనీష్,ఆంధ్రజ్యోతి విలేకరులు సంజీవ్,మోహన్ రెడ్డి,రామచంద్రయ్య,రవి కుమార్,శేఖర్ యాదవ్, చందు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో ఉద్యోగం సాధించిన రాజకుమార్ కు మిత్రబృందం సన్మానం.....



శ్రీరంగాపురు మండలం జనవరి /05 (సి కే న్యూస్ )శ్రీరంగాపూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన రాజుకుమార్ విద్యుత్ శాఖలో జే ఎల్ యం విభాగంలో ఉద్యోగం సాధించడం జరిగింది. సంతోషాన్ని వెళ్తంచేసి సన్మన్నించిన మిత్రబృందం . ఈ కార్యక్రమంలో పురుషోత్తం యాదవ్,మరియు టెన్త్ క్లాస్ మిత్రబృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో.ఆర్థిక సహాయం అందజేత.

వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమక్షంలో.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 5.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నీలం లలిత భర్త కాంగ్రెస్ నాయకులు నీలం బాబురావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి రూ. 25000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకాల కృష్ణయ్య, కాసుల వెంకన్న, సంజీవరెడ్డి, సామ రామిరెడ్డి, ఆరూరి నరసింహ, కొండూరు భాస్కర్, గోపరాజు పల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి, పులగూర్ల లింగారెడ్డి, పాలకూర మల్లేశం, చిల్లర స్వామి, సిపిఎం నాయకులు గాజుల ఆంజనేయులు ,వెంకటేశం బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బీసీ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించిన డిప్యూటీ సీఎం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 5.యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రం లో గల ప్రభుత్వ ఎస్సీ ,బీసీ గురుకుల బాలికల పాఠశాలలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు సందర్శించి విధ్యార్థినులతో కలిసి బోజనం చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 5. ధనమ్మ కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దేవరపల్లి ధనమ్మకు నిమ్స్ హాస్పిటల్ లో మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5 లక్షలు మంజూరయ్యాయని. దీనికి సంబంధించిన ఎల్‌వోసీ చెక్కును ఆదివారం జూబ్లీహిల్స్ లోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో దేవరపల్లి భూపాల్ రెడ్డి అప్పిడి లక్ష్మారెడ్డి ఉన్నారు.

# అవకాశాలను అందిపుచ్చుకోండి.

## వనవాసీ విద్యార్థులకు సైకిల్స్ వితరణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 05,**అందివచ్చిన అవకాశాలను సద్వినియోగపరుచుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ గౌరవ సలహాదారు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బి వి ఎస్ ఎల్ నరసింహారావు అన్నారు. చర్లకు చెందిన, ప్రస్తుతం హైదరాబాదులో స్థిరపడిన చిప్పా శ్రీనివాస్ - సత్యవాణి దంపతుల కుమారులు మణిదీప్, తేజ్ దీప్ ల జన్మదినం సందర్భంగా వనవాసీ విద్యార్థుల సౌకర్యం రూ. 13 వేల విలువచేసే రెండు హెూరో సైకిల్లను అందచేసారు. ఆదివారం వనవాసీ నిలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ సోదరుడు చిప్పా నరసింహమూర్తి వీటిని వనవాసీ ప్రచండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు కు అందచేసారు. కార్యక్రమం కు ముఖ్య అతిదిగా హాజరయిన నర్సింహారావు విద్యార్థులను ఉద్దేసించి ప్రసంగించారు. విద్యార్థులు దాతలు అందచేస్తున్న అవకాశాలను సద్వినియోగ పరుచుకోవాలన్నారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. విద్యార్థులు పడుతున్న అవస్థలను చూసి సైకిల్లను అందచేసిన శ్రీనివాస్ - సత్యవాణి దంపతులను అబినందించారు. గతంలో సైతం వీరు నిలయ విద్యార్థులకు పరుపులను అందచేసారని గుర్తుచేసారు. సేవా భావంతో పేద గిరిజన విద్యార్థులకు ఇటువంటి వితరణలను అందచేస్తూ దాతలు మానవత్వం వాడుకోవడం అబినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వనవాసీ నిలయ కమిటీ ఉపాధ్యక్షులు జవ్వాది మురళీకృష్ణ, కోశాదికారి వేములపల్లి ప్రవీణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రైతులను నిండా ముంచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం:- వేములపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**వేములపల్లి సీకే న్యూస్ జనవరి 5 :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి హామీలన్నింటినీ విస్మరించడమే కాకుండా అధికారంలో వచ్చినప్పుడు నుండి రాష్ట్రంలోని ప్రతి ఒక్క వర్గాన్ని అన్యాయం చేస్తుందని వేములపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం
ప్రకటించినటువంటి రైతు బంధు పథకం పై ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కరుణాకర్ రెడ్డి,చిర్ర మల్లయ్య యాదవ్, కట్టం మల్లేష్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలలో భాగంగా 420 గారెంటీలు ప్రకటించిందని అందులో ఏ ఒక్కటి నెరవేర్చక పోగా తాజాగా రాష్ట్ర రైతులకు సంవత్సరానికి ఎకరం చొప్పున పన్నెండు వేయిలు ప్రకటించినందని ఇది ముమ్మాటికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను మోసం చేయడమే అని ఆనాడు కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు సంవత్సరానికి ఎకరానికి పదివేయిల రూపాయల చొప్పున ప్రతి రైతుకు ఇస్తుండడంతో 2023 అసంబ్లీ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు కెసిఆర్ ప్రభుత్వం ఇస్తున్న పదివేల రూపాయలు రైతులకు సరిపోవని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే సంవత్సరానికి ప్రతి రైతుకు ఎకరానికి పదిహేను వేయిల రూపాయలు ఇస్తా అన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట తప్పడని తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనుకకు తీసుకొని ఎన్నికల ముందు ప్రకటించినట్టు పదిహేను వేల రూపాయలు ఇవ్వకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సమావేశంలో శెట్టిపాలెం మాజీ సర్పంచ్ మజ్జిగపు సుధాకర్ రెడ్డి,పుట్టల సందీప్,సైదిరెడ్డి,నాగరాజు,శ్రీ

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి



**సి కె న్యూస్ బూర్గంపహాడ్ షౌకత్ అలి జనవరి 5:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లోని కృష్ణ సాగర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులో తీసుకున్నారు. పోలీసులు వారి వద్ద నుండి మూడు ద్విచక్ర వాహనాలు, 18,060 రూపాయలు నగదు, ఆరు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని వారిని బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ నకు తరలించారు.

## ఆంధ్రప్రదేశ్ విద్య ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 05 :** ప్రధాని పర్యటన ఏర్పాట్లపై విశాఖ కలెక్టరేట్ లో అధికారులు, ప్రజాప్రతినిధులతో మంత్రి లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాట్లు పై చర్చించారు.

## ఎమ్మెల్యే తెల్లం ను కలిసిన భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 05,**భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ను భద్రాద్రి కొత్తగూడెం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ మాట్లాడుతు తన గెలుపు లో సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు గిరిజన దర్బార్.

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 05,**సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాల పై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## మ్యాగ్నెట్ ఆఫ్ ఎక్సలెంట్ స్కూల్లో ఇంటర్నేషనల్ ఫుడ్ ఫెస్టివల్




**సి కే న్యూస్ షాద్ నగర్ :జనవరి 5:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో మ్యాగ్నెట్ స్కూల్లో ఇంటర్నేషనల్ ఫుడ్ ఫెస్టివల్ కన్నుల పండగ జరిగింది ఇట్టి కార్యక్రమానికి మండల విద్యాధికారి మనోహర్ విచ్చేసి విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో తయారుచేసిన వంటకాలను తయారుచేసిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు తగిన సూచనలు చేసి వారినీ అభినందించడం జరిగింది పాఠశాల యొక్క డైరెక్టర్ వినోద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు తల్లిదండ్రులు తమ కోసం పడే శ్రమను మరియు సమయాన్ని తెలుసుకొని దాన్ని ప్రాధాన్యతను గుర్తించడమే దీని యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆనంద్ మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థుల అభివృద్ధికై సర్వోత్తము ముఖ్య అభివృద్ధికై పాటుపడుతుందని చెప్పడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు స్పీడ్ వర్క్ రివర్స్ వర్క్ కూడా నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క డైరెక్టర్ షబానా మేడం హాజరై విద్యార్థులను ఉత్తేజ పరచడం జరిగింది ప్రతి సంవత్సరం కూడా మ్యాగ్నెట్ ఆఫ్ ఎక్సలెంట్ స్కూల్ లో ఇంటర్నేషనల్ స్టాండేట్ విద్యను అందించడంతోపాటు ఎన్నో రకాలైన వినుత కార్యక్రమాలను విద్యార్థులకు పూర్తి విద్యను అందుకునే విధంగా జరుగుతాయని కరస్పాండెంట్ వజిత్ పాషా తెలపడం జరిగింది తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం పట్ల తమ హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది

## సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన డిఎస్పి చంద్రభాను నాయక్




**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** సేవాలాల్ మహారాజ్ పేరుతో క్రికెట్ టోర్నమెంట్ ను సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించారు . ఈ సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఇల్లందు డిఎస్పి చంద్రభాను నాయక్ విచ్చేసి టోర్నమెంట్ నిర్వాహకులు బాలాజీ , కార్యదర్శి రవి నాయక్ , తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ , డాక్టర్ భవసింగ్ లతో కలిసి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు . అంతకుముందు జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యాలీగా బంజారా సంస్కృతి సాంప్రదాయాలు , ఆచార వ్యవహారాలతో ప్రదర్శనగా బయలుదేరి సర్దార్ పటేల్ స్టేడియం కు చేరుకోవడం జరిగింది . స్టేడియం ముందు బంజారా ఆటపాటలతో ధూంధాం నిర్వహించారు . ఈ క్రికెట్ పోటీలకు మొదటి బహుమతి డాక్టర్ విజయ చౌహాన్ , డాక్టర్ సుష్మ లత 50వేల రూపాయలు , రెండో బహుమతి డాక్టర్ వెంకన్న 30 వేల రూపాయలను , మూడవ బహుమతి పదివేల రూపాయలను గాంధీ నాయక్ ఆర్ ఎస్ ఐ ప్రకటించారు . ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ పేరుతో వరుసగా రెండవ సంవత్సరం ట్రోఫీని నిర్వహిస్తూ బంజారా యువకులను ప్రోత్సహిస్తున్న అసోసియేషన్ అధ్యక్ష , కార్యదర్శులను అభినందించారు . భవిష్యత్తు కాలంలో కూడా ఇదే విధమైన స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఉండాలని కొనియాడారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికుమార్ , డాక్టర్ దేవేందర్ , దేవేందర్ శ్యాం కుమార్ , డాక్టర్ ప్రేమ్ కుమార్ , డాక్టర్ వెంకటేశ్వర్లు , డాక్టర్ లక్ష్మణ్ సింగ్ , డాక్టర్ రవికుమార్ , డాక్టర్ విశ్వనాథ్ , డాక్టర్ అరుణ్ , డాక్టర్ రంగారావు , డాక్టర్ రవీందర్ , డాక్టర్ చందు , డాక్టర్ కృష్ణ , డాక్టర్ మోహన్ , డాక్టర్ చంద్రబోస్ , గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## అంబరాన్నంటిన సిపిఐ శ్రేణుల సంబురాలు.

**కార్పొరేషన్ ఏర్పాటుపై వెల్లువెత్తిన ఆనందం.**
**బాణాసంచా కాల్చి చిందేసిన నాయకులు కార్యకర్తలు.**
**అభివృద్ధి కాముకుడు కూనంనేని.**
**కార్పొరేషన్ ఏర్పాటుతో అవదులులేని అభివృద్ధి సాధిస్తాం.**
**కార్పొరేషన్ కల సాకారం చేసుకున్న నేత 'కూనంనేని'.**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 05,**కొత్తగూడెం, పాల్వంచ జంట పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామాలను కలుపుతూ రాష్ట్ర ప్రభుతం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పై కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం కార్పొరేషనుగా మార్పు చెందుతుండటం తో నగరాలకు ధీటుగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది అవకాశాలు మెరుగుపడే అవకాశాలు ఏర్పడనున్నాయి. కార్పొరేషన్ ఏర్పాటు పై పట్టుబట్టి సాధించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు అన్ని వర్గాల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కార్పొరేషన్ ప్రకటన వెలువడటంతో సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు జరిపారు. బాణ సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు, స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు ఎమ్మెల్యే కూనంనేని కల అని, కార్పొరేషన్ ఏర్పాటుపై దృష్టి సారించిన కూనంనేని ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలతో జరిపిన చర్చలు, సంప్రదింపులు ఫలితాన్నిచ్చాయని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటై వల్ల జంట పట్టణాలు, సుజాతనగర్ మైదాన ప్రాంత గ్రామాలతో పాటు పరిసర పాతాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, మాచర్ల శ్రీనివాస్, పొలమూరి శ్రీను, దుర్గ, ధర్మరాజు, సత్యనారాయణాచారి, రామమూర్తి, యాకుబ్, బండి రమేష్, ఖయూమ్, లక్ష్మి, అజయ్, యాంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యత్వం ప్రారంభం



**పెబ్బేరు మండలం జనవరి/05 ( సి కే న్యూస్)**%ఖఔజీ (×జీఖ%) యూనియన్ ఆధ్వర్యంలో సభ్యత్వం ప్రారంభోత్సవం వనపర్తి జిల్లా పెబ్బేరు శ్రీరంగాపురం మండలాల విలేకరుల ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపల్ కార్యాలయం పై ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల విలేకరులు వారి సమస్యలను రాష్ట్ర, జిల్లా నాయకులకు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు మధు గౌడ్ మాట్లాడుతూ తమ సమస్యలను గతంలో జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి ఉచిత విద్య అనేది మన వనపర్తి జిల్లా నుంచే ప్రొసీడింగ్ కాపీ ఇప్పించానని ఆయన తెలియజేశారు... అలాగే ఎంతోమంది పాత్రికేయులకు వైద్యం కూడా ఉచితంగా చేయించామని... వైద్య విభాగానికి ఒక ప్రధాన సభ్యుని కూడా జిల్లా కేంద్రంలో పెట్టామని తెలియజేశారు. ఇకపోతే ఇండ్ల స్థలాల విషయంలో వస్తే రాష్ట్రంలోనే పెబ్బేరు శ్రీరంగాపూర్ మండలాల వారికి ఇల్లు వచ్చినందుకు చాలా సంతోషమైన విషయమని ఆయన తెలియజేశారు. దీనికి కారణం కూడా ఇండియన్ జర్నలిస్టు యూనియన్ అని ఆయన తెలియజేశారు. చిన్న చిన్న పొరపాట్లు ఏదైనా జరిగినా కూడా సరి చేసుకుని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ను ముందుకు నడిపించాలని ఉమ్మడి మండలాల విలేకరులను ఆయన కోరారు. జర్నలిస్టుల సమస్యలపై దేశంలో గళం ఎత్తే అతి పెద్ద యూనియన్ అని చెప్పుకొచ్చారు. జర్నలిస్టుల ప్రతి సమస్యను రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి జర్నలిస్టులకు కావలసిన విద్య, వైద్యం, అక్రిడేషన్ కార్డు, ఇళ్ల స్థలాలపై మొదటి నుంచి కొట్లాడి ఇప్పించిన ఏకైక యూనియన్ %×జీఖ% యూనియన్ అని.... అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న రాష్ట్ర నాయకులు అక్రిడేషన్లపై ఎంతో చర్చించి.... వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ అక్రిడేషన్ వచ్చేలా చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నామని, అర్హత గల ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ వస్తుందని....
ఒక అక్రిడేషన్ పొందుతే...
ఉచిత విద్య, వైద్యం, ఇళ్ల స్థలం, వస్తుందని తెలియజేశారు. ఒక కార్డుతో అన్ని వసతులు కల్పించే విధంగా ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ తెలియజేశారు. పెబ్బేరు కు ఎప్పటినుంచి మొదటి ప్రాధాన్యతనే ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోనే పెబ్బేరు లో ప్రెస్ క్లబ్ ను ఓ క్రమశిక్షణ మార్గం వైపు తీసుకెళ్తూ వార్తలు రాసే వారికే ప్రాధాన్యత ఇస్తూ ముందుకు తీసుకెళుతున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి బాలవర్ధన్ కి, వారి కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అలాగే సీనియర్ పాత్రికేయులకు జాతీయ స్థాయిలో,రాష్ట్రంలో, జిల్లాలో ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమ అనంతరం మొట్టమొదటిసారిగా పెబ్బేరు కొచ్చిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ కి పెబ్బేరు, శ్రీరంగాపూర్ విలేకరులు ఘనంగా సన్మానించారు. అనంతరం సీనియర్ పాత్రికేయులకు కూడా విలేకరులు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతంగా చేసిన ఉమ్మడి మండలాల విలేకరులకు, సహకరించిన తోటి పాత్రికేయ పెద్దలకు మిత్రులకు పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి.బాలవర్ధన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో %ఖఔజీ -×జీఖ% రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, పెబ్బేర్, శ్రీ రంగాపూర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# 3 నెలల్లో తీసుకునే అప్పుల్లో తెలుగు ప్రభుత్వాల లెక్కేంది?



జనవరి నుంచి మార్చివరకు రానున్న మూడు నెలల్లో దేశ వ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలు బహిరంగ మార్కెట్ నుంచి తీసుకునే అప్పుల లెక్క ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అంతకంతకూ అప్పులు తీసుకోవటం అలవాటుగామారిన రాష్ట్రాలు.. సంక్షేమ పథకాల కోసంభారీగా ఖర్చులు చేస్తున్నాయి. మార్చితో 2024-25 ఆర్థిక సంవత్సరం ముగుస్తుంది. రానున్న మూడు నెలల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలు కలిపి తీసుకునే రుణాలు రూ. 4.73 లక్షల కోట్లు కావటం గమనార్హం. దీనికి సంబంధించిన వివరాల్ని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. అన్ని రాష్ట్రాలు కలిపి జనవరిలో రూ. 1.47 లక్షల కోట్లు.. ఫిబ్రవరిలో 1.51 లక్షల కోట్లు.. మార్చిలో రూ. 1.74 లక్షల కోట్లను అప్పుగా తీసుకోన్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాల అప్పుల లెక్కేమిటంటే.. ఏపీతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం భారీగా అప్పులు తీసుకోనుంది. రానున్న మూడు నెలల్లో తెలంగాణ రూ. 30వేల కోట్లు తీసుకోనుండగా.. ఏపీ రూ. 11 వేల కోట్ల మేర అప్పు చేయనున్నాయి. తెలంగాణ రాష్ట్రం విషయానికి వస్తే జనవరి.. ఫిబ్రవరి.. మార్చి నెలల్లో ప్రతి నెలా రూ. 10వేల కోట్ల చొప్పున అప్పు తీసుకోనున్నారు. ఏపీ సైతం జనవరిలో రూ. 4వేల కోట్లు.. ఫిబ్రవరిలో రూ. 5వేల కోట్లు.. మార్చిలో రూ. 4వేలకోట్లు తీసుకున్నట్లుగా ఆర్ బీఐ షెడ్యూల్ ను విడుదల చేసింది.

ఈ మూడు నెలలకు 12 వారాల్లో ఏ వారం ఏ రాష్ట్రం ఎంత అప్పు తీసుకునే జాబితాను విడుదల చేసింది. అందులో తెలంగాణ ప్రతి వారం అప్పు చేసేందుకు వీలుగా షెడ్యూల్ సిద్ధం చేసుకుంటే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం మొత్తం 12 వారాల్లో ఆరు వారాల్లోనే రుణాల్ని తీసుకోవాలని డిసైడ్ అయ్యింది. అంతకంతకూ పెరుగుతున్న అప్పులు భారంపై ప్రజల్లో అవగాహన పెరగటంతో పాటు.. వాటిని ప్రభుత్వాలు సమర్థంగా వినియోగిస్తున్నాయా? లేదా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది.

# రేవంత్ వారి రైతుభరోసా వచ్చేసింది.. కీలక అంశాలేమంటే?






రేవంత్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఒక అంశంపై తరచూ ఆసక్తికర చర్చ నడుస్తోంది. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధును రేవంత్ సర్కారు కంటిన్యూ చేస్తుందా? లేదా? అని. గత ప్రభుత్వం ఏకరానికి రూ. 10వేలు చొప్పున ఇస్తే.. తమ పాలనలో ఎకరానికి రూ. 12వేలు ఇస్తామని చెప్పిన రేవంత్.. తమ ప్రభుత్వ హయాంలో అలాంటి ప్రకటన ఏమీ చేయకపోవటంపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఇదిలా ఉంటే.. శనివారం ముగిసిన మంత్రివర్గ సమావేశం అనంతరం.. రైతు భరోసాపై కీలక ప్రకటన చేశారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.గత ప్రభుత్వం రైతుబంధు కింద ఎకరానికి రూ. 10వేలు ఇస్తే.. తమ ప్రజాపాలనలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ. 2వేలు అదనంగా పెంచి అందరికి రూ. 12వేలు ఇవ్వాలని నిర్ణయించినట్లుగా పేర్కొన్నారు. భూములున్న వారికి రైతుభరోసా వస్తుందని.. భూములు లేని వారికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' ఇస్తామని వెల్లడించారు. తండాలు.. గూడెల్లోని వ్యవసాయ రైతుకుటుంబాలకు భూమి లేకపోవటం శాపమవుతుందని.. అలాంటి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు రేవంత్ రెడ్డి.

తాను.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటనలకు వెళ్లినప్పుడు ఈ విషయాన్ని పలువురు తమ ద్రష్టికి తీసుకొచ్చినట్లు చెప్పిన సీఎం రేవంత్.. 'భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ. 12వేలు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించాం. ఈ పథకానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంగా నామకరణం చేస్తున్నాం" అని చెప్పారు. అదే సమయంలో తాము అందించే రైతు భరోసాకు పరిమితుల్ని చెప్పేశారు సీఎం రేవంత్.

రాళ్లురప్పలు.. కొండలు.. గుట్టలు.. స్థిరాస్తి వెంచర్లు.. రహదారులు.. నివాస.. పారిశ్రామిక.. వాణిజ్య అవసరాలకు ఉపయోగించే భూములు.. నాలా మార్పిడి చేసినవి.. వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వం సేకరించిన.. వ్యవసాయయోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని ముఖ్యమంత్రి తేల్చేశారు. ఈ సమాచారాన్ని గ్రామసభలు నిర్వహించి ప్రజలకు వివరిస్తారన్నారు.

రైతుల నుంచి ఎలాంటి దరఖాస్తుల అవసరం లేకుండానే రైతుభరోసాను చెల్లించాలని డిసైడ్ చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూమికే ఇవ్వాలన్న నిర్ణయం నేపథ్యంలో.. మళ్లీ దరఖాస్తు చేయాలా? అన్న సందేహానికి బదులు చెబుతూ.. ఆ అవసరం లేదని తేల్చారు.రెవెన్యూ రికార్డులు.. ధరణి లోపాల కారణంగా పరిశ్రమలకు.. స్థిరాస్తి భూములు.. ప్రభుత్వం సేకరించిన భూములకు రైతుబంధు ఇచ్చినట్లుగా చెప్పిన సీఎం.. రైతుభరోసాలో అలా జరగదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగానే రైతుభరోసా కోసం సాయాన్ని రూ. 10వేల నుంచి రూ. 12 వేలకు పెంచామని.. భూమిలేని పేదలకు రూ. 12 వేలు ఇస్తున్నట్లుగా చెప్పుకొచ్చారు. ఆదాయ వనరులు పెంచటం.. పేదలకు పంచటమే తమ ప్రభుత్వ విధానంగా ముఖ్యమంత్రి రేవంత్ చెప్పుకోవటం గమనార్హం.

# పదేళ్ల మోడీ జమానాలో జరుగుతున్నదేంటి?



ఏడాదికి మూడుసార్లు నిర్వహించే పార్లమెంటు సమావేశాలకు సంబంధించి.. అంతకంతకూ తగ్గుతున్నచర్చల సారం ఆందోళనకు గురి చేస్తుందని చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం పార్లమెంట్ కు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఉంది. గడిచిన రెండు దశాబ్దాలుగా ఆ తీరులో మార్పు వచ్చింది. గడిచిన పదేళ్లలో అయితే.. ఈ తీరులో మరింత తేడా కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. దీంతో.. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా అరుపులు.. కేకలు.. దూషణలు.. తోపులాటలే తప్పించి.. లోతైన చర్చలు.. చట్టాలుగా చేసే అంశాలపై వాదనలు లాంటివి అంతకంతకూ తగ్గుతున్న దుస్థితి. ఇందుకు 18వ లోక్ సభ శీతాకాల సమావేశాలే నిదర్శనంగా చెప్పాలి. పార్లమెంట్ సమావేశాల్లో అత్యంత కీలకమైనది ప్రశ్నోత్తరాల సమయం. ఇది నానాటికి తగ్గిపోతోంది. ఇక్కడో విషయాన్ని ప్రస్తావించాలి. పార్లమెంట్ బిజినెస్ లో ఇతర అంశాల కోసం అదనపు గంటలు పని చేసే వెసులుబాటు ఉంటుంది కానీ ప్రశ్నోత్తరాలు వాయిదా పడితే ఆ టైంను పొడిగించరు. అందుకే.. ప్రశ్నోత్తరాల సమయాన్ని సభ్యులు నూటికి నూరు శాతం వినియోగించాల్సిన అవసరం ఉంది. బ్యాడ్ లక్ ఏమంటే.. ప్రశ్నోత్తరాల టైం తగ్గిపోతోంది. 16వ లోక్ సభలో ప్రశ్నోత్తరాల కోసం నిర్దేశించిన వ్యవధిలో కేవలం 77 శాతం.. అదే విధంగా రాజ్యసభలో 44 శాతమే వినియోగించటం చూస్తే.. విలువైన సమయం ఎలా వ్రధా అవుతుందన్న విషయం అర్థమవుతుంది. ప్రశ్నోత్తరాల టైంను కొత్తగా ఎన్నికైన సభ్యులు ఎక్కువగా వినియోగించుకుంటారు. ఇంత పెద్ద దేశంలో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలకు సంబందించిన ప్రశ్నలు వేసి వాటికి జవాబులు ఆశిస్తారు. ప్రశ్నోత్తరాల టైం రద్దు అయితే.. సభ్యులు తమకు ఉన్న విలువైన అవకాశాన్ని కోల్పోతారన్నది వాస్తవం.

మన పార్లమెంట్ వ్యవస్థలో.. నానాటికి చర్చలుజరిగే తీరు తగ్గుతుంది. దీన్ని అధికార పక్షం వారు ఒకలా.. విపక్షాలు మరోలా వ్యవహరిస్తున్నాయి. మొత్తంగా సభను సజావుగా జరిపే కన్నా.. తమ రాజకీయ బలాన్నిప్రదర్శించే వేదికలుగా పార్లమెంట్ ను మార్చేసుకోవటం అంతకంతకూ ఎక్కువ అవుతోంది. ఈ ధోరణి మోడీ అధికారంలో ఉన్న పదేళ్లలో మరింత ఎక్కువైందన్న విమర్శ ఉంది. తాజాగా ముగిసిన శీతాకాల సమావేశాల్నే తీసుకుంటే.. రాజ్యసభ ఛైర్మన్.. ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్కడ్ పై విపక్షం అవిశ్వాస తీరమానం ప్రవేశ పెట్టటానికి ఇచ్చిన నోటీసును డిప్యూటీ ఛైర్మన్ తిరస్కరించటంతోగందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో రాజ్యసభ వాయిదా పడింది. కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ను అవమానించారంటూ విపక్ష సభ్యులు గందరగోళాన్ని క్రియేట్ చేయటమే కాదు.. చివరకు అధికార.. విపక్షాల మధ్య తోపులాటలు.. ముష్టిఘాతాల వరకు వెళ్లటం చూస్తే.. పార్లమెంట్ సభలు ప్రజల సమస్యల మీద చర్చ జరగటానికా? అధికార.. విపక్షాల బలాన్ని ప్రదర్శించేందుకా అన్నది ప్రశ్నగా మారింది.సభను సజావుగా జరిపేందుకు అధికారపక్షం కాస్త తగ్గటం.. అదే సమయంలో విపక్షాలు హుందాగా వ్యవహరించటం తగ్గిపోయింది. దీంతో.. సభా సమయంలో అనూహ్య పరిణామాలకు వేదికగా మారుతోంది. నిజానికి శీతాకాల పార్లమెంట్ సమావేశాలకు భారీ ఎజెండానే సిద్ధం చేశారు. మొత్తం 16 బిల్లులు ప్రవేశ పెట్టి.. మెజార్టీ బిల్లుల్ని ఆమోదించాలని భావించారు. కానీ.. విమానయాన రంగానికి సంబంధించిన భారతీయ వాయుయాన్ విధేయక్ 2024 బిల్లు ఒక్కటి మాత్రమే ఉభయ సభల ఆమోదం పొందింది.

దేశ ఎన్నికల స్వరూపాన్ని మార్చేసే జమిలి ఎన్నికలకు సంబంధించి 129వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశ పెట్టి దాన్ని జేపీసీకి పంపారు. దేశ ప్రయోజనాలకు అవసరమైన అంశాల విషయంలో సభ ఏకాభిప్రాయానికి రావాల్సి ఉండగా.. కీలక అంశాలపైకూడా అధికార.. విపక్షాలు ఒక తాటి మీదకు రాలేని పరిస్థితి. ఈ విషయంలో అందరికి పెద్దన్నలా వ్యవహరించాల్సిన మోడీ.. ఆ పాత్రను పోషించే విషయంలో అడ్డంగా ఫెయిల్ అయ్యారన్న విమర్శ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే.. ఈ తీరు మారాలి. అందుకు ప్రభుత్వమే నడుం బిగించాలి. అందరిని కలుపుకుపోయేలా సంకేతాలు ఇవ్వటం.. పార్లమెంట్ లో సజావుగా చర్చలుజరగటానికి అవసరమైన కసరత్తు తెర వెనుక కూడా సమర్థంగా సాగాలి. లేదంటే.. విలువైన ప్రజాధనం వేస్టు కావటమే కాదు.. చర్చలు జరగకుండానే బిల్లులు కాస్తా చట్టాలుగా మారితే అది దేశ ప్రజలకే నష్టం కలిగిస్తుందన్న విషయాన్ని మర్చిపోకూడదు.

## కుంభమేళ సిత్రాలు: 32 ఏళ్లుగా స్నానం చేయలేదు.. తలపై బార్లీ సాగు



మహా కుంభమేళ కోసం దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బాబాలు.. సాధువులు.. అఘోరాలు ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ కు చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా కొందరు బాబాలు.. సాధువులు అమితంగా ఆకర్షిస్తుంటారు. అలాంటి ఇద్దరికి చెందిన విశేషాల్ని చూస్తే.. వీరిలో ఒక బాబా గత 32 ఏళ్లుగా స్నానమే చేయలేదు. మరో బాబా తల మీద ఏకంగా బార్లీని పండిస్తున్నారు. వీరిద్దరూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. 32 ఏళ్లుగా స్నానం చేయని బాబా పేరు ఛోటూ బాబా. ఆయన అసలు పేరు గంగాపురి మహరాజ్. అసోంలోని కామాఖ్య పీఠానికి చెందిన ఆయన ఎత్తు కేవలం 3.8 అడుగులు మాత్రమే. ఆయన వయసు 57 ఏళ్లు. గడిచిన 32 ఏళ్లుగా ఆయన స్నానం చేయలేదు. తానో కోరిక కోరుకున్నానని.. అది తీరే వరకు స్నానం చేయకూడదని నిర్ణయించుకున్నట్లుగా చెప్పిన ఆయన.. తన కోరిక ఏమిటో మాత్రం వెల్లడించలేదు.ఆత్మ పరమాత్మతో అనుసంధానం అవుతుందని.. అందుకే తాను మహా కుంభమేళకు వచ్చినట్లుగా పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. సాధువుగా మారి గడిచిన ఐదేళ్లుగా తలపై బార్లీ సాగు చేస్తున్న ధాన్ వాలే బాబా సోషల్ మీడియాలో ప్రముఖంగా ఉంటారు. ఆయన తీరు భిన్నంగా ఉంటుంది. అందుకే ప్రయాగ్ రాజ్ లో ఆయన ప్రముఖంగా కనిపిస్తారు. ఆయన్ను అందరూ గుర్తిస్తారు. ఆయన అసలు పేరు అమర్ జీత్. కెమికల్స్ తో పండించిన ఆహార పదార్థాలతో మనుషుల అనారోగ్యం పాలవ్వుతన్నారని.. అందుకే ప్రకృతి సిద్ధమైన సాగు మీద అవగాహన కల్పించటం కోసం ఆయనీ విచిత్రమైన పని చేస్తుంటారు. తల మీద బార్లీ సాగు చేసే ఆయన.. పడుకునే విధానం ఎలా ఉంటుందన్న సందేహం పలువురికి వస్తుంది.

## ఉబర్ ఇండియాకు రూ.54వేల ఫైన్.. ఎందుకో తెలుసా?

ఉబర్ ఇండియాకు వినియోగదారుల కోర్టు ఫైన్ షాకిచ్చింది. వినియోగదారులకు అందించాల్సిన సేవల్లో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించినందుకు ఎదురుదెబ్బ తగిలింది. ఈ తరహాలో నిత్యం పలువురికి సమస్యలు ఎదురవుతున్నా.. చాలామంది పట్టించుకోరు. కానీ.. అందుకు భిన్నంగా ఒకరు మాత్రం ఈ ఇష్యూను సీరియస్ గా తీసుకున్నారు. దీనికి ఫలితంగా వినియోగదారుల కోర్టు ఫిర్యాదుదారుకు ఊరట కలిగించే ఆదేశాల్ని జారీ చేశారు. అసలేం జరిగిందంటే..సౌత్ ఢిల్లీకి చెందిన ఒక డాక్టర్ 2021 నవంబరు 29న ఇండోర్ వెళ్లేందుకు ఫ్లైట్ టికెట్ బుక్ చేసుకున్నారు. ఉదయం 3.15 గంటలకు ఎయిర్ పోర్టు వెళ్లేందుకు ఉబర్ క్యాబ్ బుక్ చేసుకున్నారు. ఎంతసేపటికి క్యాబ్ రాకపోవటంతో డ్రైవర్ కు ఫోన్ చేశారు. కానీ.. డ్రైవర్ రియాక్టు కాలేదు. దీంతో ఉబర్ కస్టమర్ కేర్ కు కంప్లైంట్ చేసినా ఫలితం లేకపోయింది.దీంతో మరో క్యాబ్ బుక్ చేసుకొని ఎయిర్ పోర్టుకు చేరుకోగా.. అప్పటికే ఫ్లైట్ వెళ్లిపోయింది. దీంతో తనకు జరిగిన నష్టం గురించి వినియోగదారుల కోర్టులో కేసు వేశారు. దీనిపై విచారణ చేసిన కోర్టు.. ఉబర్ ఇండియాకు రూ. 54 వేలు జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరో ఫ్లైట్ టికెట్ కోసం పెట్టిన రూ. 24 వేలు.. మానసిక క్షోభకు గురి చేసినందుకు రూ. 30 వేలుచెల్లించాలని ఉబర్ ను ఆదేశించింది. ఈ తరహాలో క్యాబ్ ఆపరేటర్ల కారణంగా చేదు అనుభవాలు ఎదురైతే.. ఎవరికి వారు బాధపడే కన్నా వినియోగదారుల కోర్టును ఆశ్రయించటం మంచిది.

## చలికాలంలో ఎక్కువగా తలనొప్పి వస్తోందా.. ఈ టిప్స్ ఫాలో అయితే క్షణాల్లో రిలీఫ్ వస్తుంది..

చలికాలంలో తరచూ తలనొప్పి వస్తోందంటూ చాలామంది కంప్లైంట్ చేస్తూ ఉంటారు.. మైగ్రెన్, సైనస్ వంటి ప్రాబ్లమ్స్ ఉన్నోళ్లకు సహజంగానే చలికాలంలో సమస్య ఎక్కువవుతూ ఉంటుంది. మరోవైపు చలికాలంలో పొద్దున్నే లేవడానికి చాలామంది ఇష్టపడరు.. లేట్ గా లేద్దాం అనుకుంటారు కానీ.. పనుల వల్ల ఉదయాన్నే లేవాల్సి వస్తుంది. దీనివల్ల స్లీప్ ప్యాటర్న్ డిస్టర్బ్ అయ్యి తలనొప్పి వస్తుంది. ఈ సమస్య నుండి ఎలా బయటపడాలో తెలియక చాలామంది ఇబ్బంది పడుతుంటారు. అయితే.. కొన్ని టిప్స్ ఫాలో అవ్వడం వల్ల చలికాలంలో వచ్చే తలనొప్పి నుండి రిలీఫ్ పొందవచ్చు... అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**చలికాలంలో వచ్చే తలనొప్పిని దూరం చేసే చిట్కాలు:**

**హీటింగ్ ప్యాడ్ వాడటండి:**

హీటింగ్ ప్యాడ్స్ వాడటం వల్ల చలికాలంలో వచ్చే తలనొప్పి నుండి త్వరగా రిలీఫ్ పొందవచ్చు. చలి తలనొప్పి వచ్చినప్పుడు తలపై కొద్దిసేపు హీటింగ్ ప్యాడ్ పెట్టడం వల్ల త్వరగా రిలీఫ్ వస్తుంది.. అంతే కాకుండా మెడ, భుజాలపై హీటింగ్ ప్యాడ్ పెట్టుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

**మసాజ్ థెరపీ:**

చలి వల్ల వచ్చే తలనొప్పికి మసాజ్ థెరపీ మంచి రెమిడీ అని చెప్పచ్చు. తలనొప్పి వచ్చే ట్రిగర్ పాయింట్ దగ్గర మసాజ్ చేస్తే క్షణాల్లో నొప్పి మాయమై రిలీఫ్ వస్తుంది. మసాజ్ వల్ల తలనొప్పి మాత్రమే కాకుండా స్ట్రెస్ లెవెల్స్ కూడా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

**బ్రీతింగ్ ఎక్సర్సైజెస్:**

తలనొప్పి నుండి బ్రీతింగ్ ఎక్సర్సైజెస్ మంచి ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే బ్రీతింగ్ ఎక్సర్సైజెస్ చేయడం అందరి వల్ల సాధ్యం అవ్వదు. కానీ.. బ్రీతింగ్ ఎక్సర్ సైజెస్ వల్ల బాడీ మజిల్స్ రిలాక్స్ అయ్యి స్ట్రెస్ లెవెల్స్ కూడా తగ్గుతాయి. క్రమం తప్పకుండా బ్రీతింగ్ ఎక్సర్సైజెస్ చేయడం ద్వారా తలనొప్పి నుండి ఉపశమనం పొందొచ్చు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# రైతుల కోసం పథకాలు...

కొత్త ఏడాది రైతుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టింది. ప్రకృతి వైపరిత్యాలతో తల్లడిల్లుతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రధాని ఫసల్ బీమా యోజన పరిధిని పెంచింది. ఇందుకు 69 వేల 515 కోట్లు ఈ పథకానికి కేటాయించింది. ఈ పథకంతో 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. అంతేకాకుండా పీఎం ఫసల్ బీమా యోజనలో మార్పులు చేశారు. 23 రాష్ట్రాలకు , 4 కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ పథకంలో భాగస్వామ్యం ఉంది. అయితే బీమా చెల్లింపు విషయంలో ఈశాన్య రాష్ట్రాలకు 90 శాతం ప్రీమియంను కేంద్రమే భరించబోతోంది. మిగతా రాష్ట్రాల్లో 50 శాతం చెల్లిస్తారు.. మరోవైపు ఎరువులపై సబ్సిడీని పెంచింది కేంద్రం.. విపత్తు తీవ్రతను తగ్గించడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్.. ఈ సంవత్సరాన్ని రైతు సంక్షేమ సంవత్సరంగా ప్రధాని మోదీ ప్రకటించారని అన్నారు. ఫసల్ బీమా యోజన రైతు జీవితాల్లో గణనీయమైన మార్పును తెచ్చిందన్నారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం 11.9 లక్షల కోట్లు గత పదేళ్లలో ఖర్చు చేసినట్టు వెల్లడించారు. అంతేకాదు 2025లో తొలి క్యాబినెట్ భేటీని ప్రధాని మోదీ రైతులకు అంకితం చేసింది కేంద్రంఇక డీఏపీపై అదనపు భారాన్ని కేంద్రమే భరించనుంది. ఇకపై ఒక 50 కిలోల డీఏపీ బస్తా 1350 రూపాయలకే లభ్యం కానుంది. కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చూకూరనుంది. అదేవిధంగా ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ'కి కేంద్రం రూ.800 కోట్ల నిధిని ఏర్పాటు చేసింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు.క్యాబినెట్ నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు ప్రధానిమోదీ. రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం తమదేనని.. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే మన రైతులు గర్వకారణమన్నారు. 2025 మొదటి క్యాబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేయడం?ఆనందంగా ఉందన్నారు మోదీ.2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసి 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చింది. అయితే, భూస్థాయిలో ఉన్న వాస్తవాలు మాత్రం వ్యవసాయ విధానాల్లో ఉన్న లోపాలను, కార్పొరేట్ లాభాలను కాపాడే విధానాలను, ప్రతిపక్షాల గళాన్ని అణిచివేసే ప్రభుత్వ వైఖరిని వెల్లడించాయి. ప్రభుత్వం ప్రారంభంలోనే రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కొన్ని పథకాలను ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాలు రైతులకు ఏడాదికి రూ. 6,000 సాయం అందజేయడం ద్వారాఆర్థిక ఒత్తిడిని తగ్గించడమే లక్ష్యంగా ప్రవేశపెట్టబడ్డాయి.భూమి ఆరోగ్యకార్డులు, ప్రధానమంత్రి పంట భీమా యోజన వంటి పథకాలు సుస్థిర వ్యవసాయానికి, పంట నష్టాల నుంచి రక్షణకు ఉపయోగపడతాయని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులు, శీతల గిడ్డంగుల వంటి మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించే ప్రయత్నంగా గొప్పగా చాటుకున్నారు. కానీ, ఈ చర్యలు పరిమిత ప్రభావాన్ని మాత్రమే చూపించాయి. పిఎం కిసాన్ పథకం ద్వారా కొంతమంది రైతులకే లబ్ధి కలిగింది. అయితే కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు వంటి వారు పూర్తిగా ఈ పథకాల పరిధికి దూరంగా ఉన్నారు. పంట భీమా పథకాలు చాలా సందర్భాల్లో రైతులకు న్యాయమైన పరిహారం అందించలేకపోయాయి. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న లక్ష్యం దూరమైంది.జాతీయ నమూనా సర్వే కార్యాలయం (ఎన్ఎస్ఎస్ఒ) ప్రకారం, వ్యవసాయ కుటుంబం సగటు నెలసరి ఆదాయం కేవలం రూ. 10,218 మాత్రమే. ఇది బతుకుదెరువుకు సరిపడటం లేదు. 2020లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలు ఈ సమస్యలను మరింతగా వేగవంతం చేశాయి. వీటిని సంస్కరణలుగా ప్రచారం చేసినప్పటికీ, రైతులు వీటిని తమ జీవనోపాధిపై నేరుగా దాడిగా చూశారు. కనీస మద్దతు ధర (ఎంఎస్పి) వ్యవస్థను బలహీనపరచడం, వ్యవసాయ మార్కెట్లను కార్పొరేట్ సంస్థలకు అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలు చిన్న రైతులను పెను ప్రమాదంలోకి నెట్టేశాయి. ఈ చట్టాలపై రైతుల నిరసనలు విరుచుకుపడ్డాయి. ముఖ్యంగా పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్ ప్రాంతాల రైతులు ఢిల్లీకి చేరి ఏడాదిన్నరపాటు శాంతియుత నిరసనలు కొనసాగించారు.కానీ ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడానికి బదులుగా, కఠినమైన చర్యలను తీసుకుంది. నిరసనకారులపై టియర్ గ్యాస్, వాటర్ కాన్నన్‌లు వాడటంతో పాటు, 750 మందికి పైగా రైతులు అకాల మరణాల పాలయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చివరికి ఈ చట్టాలను 2021 నవంబరులో వెనక్కి తీసుకున్నప్పటికీ, రైతుల ప్రధాన డిమాండ్లలో ఒకటైన స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను ఇప్పటికీ అమలు చేయలేదు. పంటల ఉత్పత్తి ఖర్చును 1.5 రెట్లు ఎంఎస్పిగా నిర్ణయించడం వంటి అంశాలు ఇంకా ఎదురుచూస్తూనే ఉన్నాయి.రైతుల ఆర్థిక సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. భారత దేశంలో 86 శాతం మంది రైతులు రెండు హెక్టార్ల కంటే తక్కువ భూమిని కలిగి ఉన్న చిన్న రైతులే. వీరు పెరుగుతున్న ఖర్చులు, సంస్థాగతరుణాల లభ్యతలో లోపం, మార్కెట్ లో అస్థిరత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు ప్రభుత్వం తన ప్రాధాన్యతలను మారుస్తూ, రైతు జీవనోపాధిని సురక్షితంగా చేయడానికి దిశానిర్దేశం చేయాలి. వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులకు పథకాలు అందుబాటులోకి తెచ్చి, ఆర్థిక న్యాయం చేయాలి. రైతుల డిమాండ్లను తీర్చి, సమర్థనీయమైన వ్యవసాయ విధానాలను అమలు చేయడం ద్వారా మాత్రమే ఒక ప్రజాస్వామ్య భారతదేశం ఆవిర్భవించగలదు.

# పచ్చి బఠానీ ఎంత ఆరోగ్యమో తెలుసా.. బరువు తగ్గుతారు.. రక్తం పెరుగుతుంది.. ఎముకలు ఇలా..!



పచ్చి బఠానీ చాలామంది ఇష్టంగా తింటారు. కూరగా యలతో కలిపి పలు వంటల్లో వండుతారు. ఎక్కువగా వెజ్, నాన్వెజ్ బిర్యానీలలో వేస్తారు. అలాగే పన్నీరు కర్రీ, ఆలు కుర్మాలో వేస్తారు. పచ్చి బఠానీ తినడం వల్ల అనేక ఉపయోగా లున్నాయి, కంటి సమస్యలను నివారించవచ్చు, రక్తహీనత ఉన్నవాళ్లు ఇవి తింటే రక్తం పెరుగుతుంది, ఎముకలు, దంతాలు మరింత బలంగా తయారవుతాయి. ఇవి తింటే పి ల్లల్లో ఎదుగుదల బాగుంటుంది, జీర్ణవ్యవస్థను మెరుగు పరు స్తుంది, అలాగని ఎక్కువ తింటే ఎసిడిటీ వచ్చే ప్రమాదం ఉంది. చాలా రోగాలు దరికి రావు. విటమిన్ ఎ, బి1, బి2 సి, ఐరన్, కాల్షియం, పాస్పరస్ వీటిలో ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి. వీటిని తింటే శరీరానికి కావాల్సి సంత శక్తి లభిస్తుంది. వెంటనే ఆకలి కూడా వేయదు. వీటిని తిన్న తర్వాత మిగిలిన పదా ర్థాలు తక్కువ తీసుకుంటారు.తక్కువ క్యాలరీలు అందుతాయి కాబట్టి, బరువు పెరిగే ప్రమాదం రాదు. వీటిని తినడం వల్ల ఫైబర్ కూడా లభిస్తుంది. కాబట్టి రోజూ తినే ఆహారంలో పచ్చి బఠానీ లేకపోయినా వారానికి ఒక సారైనా వీటిని సూప్ గా అయినా తీసుకుంటే అన్ని విధాలా మంచిది.

# షుగర్ ఉన్న వారు తీసుకోవాల్సిన చిరు ధాన్యాలు ఇవే.. వీటిని తింటే ఆరోగ్యంతోపాటు బలం కూడా..!



మధుమేహం వ్యాధితో బాధపడే వాళ్లకు ఆకలి ఎక్కువగా ఉంటుందంటారు. ఆకలేసిన ప్రతిసారీ ఏది పడితే అది తింటే శరీరంలో చక్కెర శాతం మరింత అధికమయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి కొర్రలు, సామలు లాంటి చిరుధాన్యాలతో చేసిన ఆహారం తింటే ఆకలి తీరడంతో పాటు ఆరోగ్యమూ బాగుంటుంది. చిరుధాన్యాలను ఒక పద్ధతిలో తింటే వ్యాధి కూడా నయమవుతుంది. అంటున్నారు డాక్టర్లు. కొన్ని రకాల ధాన్యాలను ఒక క్రమంలో వండుకుని తినాలి. ఇలా తింటే షుగర్ అదుపులో ఉంటుంది.కొర్రలు రెండు రోజులు, సామలు రెండు రోజులు, అరికలు రెండు రోజులు, ఊదలు రెండు రోజులు, అండు కొర్రలు రెండు రోజులు తీసుకోవాలి. ముందుగా ఈ ధాన్యాలను ఒకేసారి తెచ్చిపెట్టుకోవాలి. అలా చేస్తే వండుకునేటప్పుడు. ఇబ్బంది ఉండదు. వీటిని వండటానికి ముందు 3 నుంచి 6 గంటల పాటు నానబెట్టాలి. వీటిలో కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది.

అలాగే ఫైబర్ శాతం కూడా ఎక్కువ.అందువల్ల ఊబకాయంతో ఇబ్బంది పడేవాళ్లు, బరువు తగ్గాలి అనుకునే వాళ్లు క్రమం తప్పకుండా తీసుకుంటే మంచిది. తప్పకుండా వాళ్ల శరీర బరువులో మార్పు కనిపిస్తుందంటున్నారు బరువు తగ్గిన వాళ్లు.

# నైట్ ఛార్జింగ్ పెట్టి పడుకోవడం, వైఫై ఆన్ చేసి అంతే ఉంచడం.. ఇలా చేస్తున్నారా..?




స్మార్ట్ ఫోన్ల వినియోగం అయితే తెగ పెరిగిపోయింది కానీ ఆ స్మార్ట్ ఫోన్లను ఎలా వాడితే ఎక్కువ కాలం సక్రమంగా పనిచేస్తాయనేది చాలామందికి తెలియదు. ఈ కారణం వల్లే రెండేళ్లకు, మూడేళ్లకు స్మార్ట్ ఫోన్లను మారుస్తూ డబ్బులు వదిలించుకుంటుంటారు. కానీ.. స్మార్ట్ ఫోన్ వాడే విషయంలో కొన్ని టిప్స్ పాటించడం వల్ల ఐదారేళ్ల పాటు ఛార్జింగ్ దిగిపోకుండా, హీటింగ్ ప్రాబ్లం లేకుండా ఫోన్ ను సాఫీగా వాడుకోవచ్చు. స్మార్ట్ ఫోన్లకు ప్రధాన సమస్య ఛార్జింగ్ దిగిపోతూ ఉండటం.ఫోన్ వాడినా, వాడకపోయినా కొన్ని యాప్స్ బ్యాక్ గ్రౌండ్‌లో రన్ అవుతుండటం వల్ల ఛార్జింగ్ దిగిపోతూ ఉంటుంది. బ్యాక్ గ్రౌండ్‌లో రన్ అవుతున్న యాప్స్ ను నిలుపుదల చేసే ఆప్షన్ కూడా స్మార్ట్ ఫోన్లలో వచ్చింది. కానీ.. ఈ ఆప్షన్ చాలామందికి తెలియదు. అంతేకాకుండా.. స్మార్ట్ ఫోన్ కు ఛార్జింగ్ పెట్టే చాలామంది తెలియక, అవగాహన లేక ఒక పెద్దతప్పుచేస్తున్నారు. ఛార్జింగ్ తక్కువగా ఉందని చూసుకున్న వెంటనే 100 శాతం ఛార్జింగ్ అయ్యేంతవరకూ ఛార్జింగ్ పెడుతూనే ఉంటారు. ఇంకొంతమంది అయితే నైట్ ఛార్జింగ్ పెట్టేసి తెల్లారి తీస్తుంటారు. ఇది స్మార్ట్ ఫోన్ బ్యాటరీ మన్నికను దెబ్బతీస్తుందని టెక్ నిపుణులు తెలిపారు.

100 శాతం ఛార్జింగ్ అయిన తర్వాత కూడా ఛార్జింగ్ పెట్టి ఉంచితే ఆ స్థితిని Trickle Charging అంటారు. అంటే.. ఛార్జింగ్ 100 శాతం దాటాక కూడా నైట్ మొత్తం అలానే ఉంచడం వల్ల స్మార్ట్ ఫోన్ కొంత పవర్‌ను కోల్పోయి మళ్లీ ఛార్జింగ్ అవుతూ ఉంటుంది. ఇలా అవడం వల్ల.. స్మార్ట్ ఫోన్ హీటయ్యే ఛాన్స్ ఉంది. బ్యాటరీ అయితే పేలే అవకాశాలు తక్కువ గానీ ఓవర్ ఛార్జింగ్ వల్ల బ్యాటరీ లైఫ్‌స్పాన్‌పై ప్రభావం పడుతుంది.

మనం తెలిసోతెలియకో.. 100 శాతం ఛార్జింగ్ పెడితే ఎక్కువ సేపు వాడుకోవచ్చని పడే కక్కుర్తి వల్ల ఫోన్ ఛార్జింగ్ రానురానూ త్వరగా దిగిపోతూ ఉంటుంది. అందువల్ల.. మొబైల్ కు 100 శాతం ఛార్జింగ్ పెట్టడం ఇకనైనా మానేసి 80 శాతం వరకూ ఛార్జింగ్ రాగానే ఛార్జర్ తీసేయండి. స్మార్ట్ ఫోన్ ఛార్జింగ్ మరీ 5 నుంచి 10 శాతం వచ్చేంత వరకూ వాడుతూ ఉండకుండా 20 శాతానికి రాగానే ఛార్జింగ్ పెట్టండి. ఈ రెండు టిప్స్ పాటిస్తే స్మార్ట్ ఫోన్ సరిగా ఛార్జింగ్ ఉండటం లేదనే ప్రాబ్లంకు వీలైనంత వరకూ చెక్ పెట్టేయొచ్చు.

**బ్యాటరీ ఫర్మామెన్స్ పెంచుకోవడానికి ఇంకొన్ని టిప్స్:**

ఛార్జింగ్ తక్కువగా ఉన్నప్పుడు బ్యాటరీ సేవర్ మోడ్ ఆన్ చేసుకోవడం

స్క్రీన్ బ్రైట్‌నెస్ తగ్గించుకోవడం లేదా ఆటో బ్రైట్‌నెస్ లో ఉంచుకోవడం

వాడకుండా ఉన్న బ్యాక్ గ్రౌండ్ యాప్స్‌ను క్లోజ్ చేసుకోవడం

బ్యాటరీ ఆప్టిమైజేషన్స్‌తో సహా మీ ఫోన్ సాఫ్ట్ వేర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం

చాలామంది స్మార్ట్ ఫోన్ యూజర్లకు వాడుకోవడం అయిపోయిన తర్వాత బ్లూటూత్, వైఫై, జీపీఎస్ ఆన్ చేసి ఉంచడం ఒక అలవాటైపోయింది. వీటిని ఇలా ఆన్ చేయడం వల్ల కూడా ఛార్జింగ్ దిగిపోతూ ఉంటుంది. ఈ ఫీచర్స్‌ను ఆఫ్ చేసుకోవడం బెటర్

# మేని విరుపులతో మతులు చెడగొడుతున్న జాకీ



'సాహో'లో బ్యాడ్ బోయ్ వెంటపడే బ్యాడ్ గాళ్ గా యూత్ హృదయాల్లో తిష్ఠ వేసింది జాక్విలిన్ ఫెర్నాండెజ్. ఈ శ్రీలంకన్ బ్యూటీ కి సౌత్ లో భారీ ఫాలోయింగ్ పెరిగింది ఈ పాట తో. ఆ తర్వాత సౌత్ లో వరుసగా అవకాశాలు క్యూకట్టాయి. పలు ఐటమ్ నంబర్లలో ను జాకీ నర్తించే అవకాశాల్ని దక్కించుకుంది. కోట్లా ది రూపాయల పారితోషికాలు అందుకుంది. బాలీవుడ్ లో భాయ్ సల్మాన్ అండ తో వరుస అవకాశాల్ని దక్కించుకున్న జాక్విలిన్ ఆ తర్వాత కాన్ మాన్ సుఖేష్ చంద్రశేఖర్ తో సాహచర్యం చేయడం 200 కోట్ల దోపిడీ కేసు లో చిక్కుకోవడం తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసు విచారణ సాగుతోంది. కండిషన్డ్ బెయిల్ పై బయట ఉన్న జాక్విలిన్ ఇప్పుడు తన సినిమాలు తాను చేసుకుంటూ బిజీ గా ఉంది. ప్రతిసారీ జాక్విలిన్ అవార్డ్ వేదికల పై స్పెషల్ నంబర్ల తో కేంద్రక ఆకర్షణగా వెలిగిపోవడం తెలిసినదే. అలాంటి సదవకాశాన్ని మళ్లీ సద్వినియోగం చేసుకుంది ఈ బ్యూటీ. ఫిల్మ్ఫేర్ అయినా.. దబ్యాంగ్ టూర్ అయినా లేదా %××ఖీూ%లో ఇటీవలి ప్రదర్శన అయినా జాకీ అద్భుతమైన నృత్య ప్రదర్శనతో మనసుల్ని గెలవడంలో ఎప్పుడూ విఫలం కాలేదు. జాకీ నృత్యం కట్టి పడేస్తుంది. జాకీ ప్రదర్శనలు ప్రతిసారీ సోషల్ మీడియా లో ట్రెండింగ్ టాపిక్ గా మారుతున్నాయి. అవార్డ్స్ లో స్టేజ్-బర్నింగ్ ప్రదర్శనతో షో స్టాపర్ గా నిలిచింది జాకీ. సిజ్లింగ్ డ్యాన్స్ నంబర్ లతో ప్రేక్షకుల్లో గుబులు పెంచింది. జాకీ మేనివిరుపులు కిల్లింగ్ భంగిమల తో నర్తనలు మత్తెక్కించాయి. ఈ వేదిక పై 'జుమ్మే కీ రాత్' వంటి కొన్ని చార్ట్ బస్టర్ నంబర్ లను ..షో మీ ది తుమ్కా-పానీ పానీ బర్సా.. వంటి పాటల కు డ్యాన్సులు చేసింది. అభిమానులు ఆ నృత్యాల ను చూసి మురిసిపోయారు. ఈ అవార్డు ఫంక్షన్ లో జాకీ డ్యాన్సులు హైలైట్.

జాక్వెలిన్ కెరీర్ మ్యాటర్ కి వస్తే... తదుపరి సోనూ సూద్ తో కలిసి 'ఫతే'లో కనిపించనుంది. భవిష్యత్ లై నప్ లో విద్యుత్ జమ్వాల్ - అర్జున్ రాంపాల్ లతో పాటు నటించనుంది. మరో వైపు పవన్ కల్యాణ్ తదుపరి చిత్రం లో ఓ ఐటమ్ నంబర్ లో జాక్విలిన్ నర్తించనుందన్న గుసగుసలు వైరల్ అవుతున్నాయి. అయితే దీని కి అధికారికంగా కన్ఫర్మేషన్ రావాల్సి ఉంది.



సమంత అద్భుతమైన లుక్స్



అవికా గోర్ యొక్క ఆకట్టుకునే క్లిక్‌లు

# యానిమల్ బ్యూటీ చేసేవన్నీ ఆ పాత్రలే..!



తెలుగు దర్శకుడు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో వచ్చిన 'యానిమల్' సినిమాతో తృప్తి డిమ్రి ఓవర్ నైట్ స్టార్ అయ్యింది. ఆ సినిమాలో రణబీర్ కపూర్‌తో చేసిన రొమాంటిక్ సీన్స్‌తో పాటు, నటనతోనూ మెప్పించింది. యానిమల్ సినిమా వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సొంతం చేసుకున్న నేపథ్యంలో హీరోయిన్‌గా నటించిన రష్మిక మందన్న కంటే తృప్తి డిమ్రికి ఎక్కువ ఫేం దక్కింది. బాలీవుడ్‌లో ఈ అమ్మడు ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. 2023లో యానిమల్ సినిమా వచ్చింది. ఆ ఏడాది చివర్లో వచ్చిన యానిమల్ తర్వాత వరుసగా సినిమా ఆఫర్లు త్రిప్తి తలుపు తట్టాయి అంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు వచ్చాయి.

యానిమల్ వంటి బిగ్గెస్ట్ మూవీ తర్వాత చిన్నా చితకా సినిమాలు చేయకూడదు అనే ఉద్దేశ్యంతో వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్‌ని ఓకే అని చెప్పకుండా ఆచితూచి ఎంపిక చేసుకుంటూ నటించింది. ఈ ఏడాది తృప్తి నుంచి మూడు సినిమాలు వచ్చాయి. బ్యాడ్ న్యూస్ కి మంచి స్పందన వచ్చింది. భూల్ భులయ్యా 3 బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ ఏడాదిలో మూడు సినిమాలతోనూ మంచి పేరును సొంతం చేసుకోవడంతో పాటు డీసెంట్ హిట్‌లను సొంతం చేసుకున్న తృప్తి వచ్చే ఏడాది మరిన్ని సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇక్కడ తృప్తి ని అభిమానించే వారు కొందరు ఆమె విషయంలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

2024లో ఆమె నటించిన మూడు సినిమాల్లోనూ అందాల ఆరబోతకి పరిమితం అయ్యింది. కొన్ని సీన్స్‌లో యాక్టింగ్‌తో మెప్పించినా మొత్తంగా ఆమెను గురించి మాట్లాడితే స్కిన్ షో గురించి మాట్లాడుతూ ఉన్నారు. అందుకే ముందు ముందు ఆమె చేస్తున్న సినిమాలు, చేయబోతున్న సినిమాల విషయంలో కాస్త జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. స్కిన్ షో వరకే చేస్తే తక్కువ కాలంకే ఆమె ఫేడ్ ఔట్ అయ్యే ప్రమాదం ఉంది. కనుక నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంపిక చేసుకోవడం మాత్రమే కాకుండా సినిమా కథలో ప్రాముఖ్యత ఉన్న పాత్ర అయితేనే ఎంపిక చేసుకోవాలని అభిమానులు విజ్ఞప్తి చేస్తున్నారు.సందీప్ రెడ్డి ప్రస్తుతం స్పిరిట్ సినిమా వర్క్‌లో బిజీగా ఉన్నాడు. వచ్చే ఏడాది ఆరంభంలో స్పిరిట్ సినిమాను మొదలు పెట్టబోతున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. 2025లోనే యానిమల్ సినిమాకు సీక్వెల్‌గా యానిమల్ పార్క్‌ను సందీప్ రెడ్డి వంగ మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. యానిమల్ లో మంచి నటనతో మంచి పాత్రతో మెప్పించిన తృప్తికి యానిమల్ పార్క్‌లో ఛాన్స్ దక్కేనా అనేది చూడాలి. ఒక వేళ యానిమల్ పార్క్‌లోనూ ఆమె ఉంటే కచ్చితంగా సినిమాకు ప్లస్ కావడంతో పాటు ఆమె కెరీర్‌కి మంచి జరుగుతుంది అనే అభిప్రాయంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు.